


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 22-11-2022 సంపుటి : 04 సంచిక :81 పేజీలు : 4 వెల : రూ 3-00


# నరసాపురంలో రూ.3,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ఏలూరు నవంబర్ 21, నరసాపురంలో ఒకేసారి ఇన్ని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఎన్నడూ జరగలేదని, దేవుడి దయతో నర్సాపురంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రూ.3,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామని సీఎం అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఏపీ ఆక్వా యూనివర్సిటీ, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ కు సీఎం శంకుస్థాపన చేస్తారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు, పలు ప్రారంభోత్సవాలు చేస్తారు. తర్వాత మత్స్యకార బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. . నరసాపురం నియోజకవర్గ పర్యటనలో సుమారు 3వేల 197 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం జగన్ శ్రీకారం చుడతారని మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు.ఈ సందర్భంగా బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ, ఒకేరోజు ఇన్ని ప్రారంభోత్సవాలు చేయడం నర్సాపురం చరిత్రలో ఇదే మొదటిసారి అని సీఎం జగన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా యూనివర్శిటీకి శంకుస్థాపన చేశాం. నరసాపురం ఆక్వా రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం అన్నారు.నర్సాపురం రూపురేఖలు మార్చేందుకు మన ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఫిషరీస్ యూనివర్శిటీతో నర్సాపురం రూపురేఖలు మారతాయి. ఆక్వారంగం నర్సాపురానికి ఎంత ప్రధానమైందో తెలుసు. ఫిషరీస్ వర్శిటీలు తమిళనాడు, కేరళలో మాత్రమే ఉన్నాయి. ఆక్వా కల్చర్ సుస్థిర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. దేశంలో 3వ ఫిషరీష్ యూనివర్శిటీ ఏపీలో రాబోతుంది. రూ.332 కోట్ల వ్యయంతో ఫిషరీష్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం జగన్ అన్నారు.ముమ్మిడివరంలో వేట కోల్పోయినవారికి అండగా నిలుస్తున్నాం. వేట కోల్పోయిన వారికి రెండో దఫా పరిహారం అందిస్తున్నాం. ఈ ప్రభుత్వం మీది.. మీకు అండగా ఉంటుంది. జగనన్న ప్రభుత్వం అంటే మన ప్రభుత్వం అనుకునేలా పాలన చేస్తున్నాం. ఎన్నికలప్పుడు చెప్పిన హామీలను నెరవేరుస్తున్నాం. నేను విన్నాను.. నేను.. ఉన్నాను.. అని చెప్పి హామీని నెరవేరుస్తున్నాం. నర్సాపురంలో దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం" అని సీఎం అన్నారు.టీడీపీపై జగన్ ఘాటూ విమర్శలుచంద్రబాబు హయాంలో జరగనట్టుగా వారి ఊహలకు అందని విధంగా అన్ని వర్గాలకు తమ ప్రభుత్వం నిలబడిందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు పాలనలో కనీసం కుప్పం ప్రజలకు కూడా మంచి చేయలేదని విమర్శించారు. తాము ఫలానా చేశామని చెప్పుకోలేక ఈ మధ్య నోటికి పని చెబుతున్నారని విమర్శించారు. టీడీపీ అంటేనే తెలుగు బూతుల పార్టీగా మార్చేశారని ఎద్దేవా చేశారు. దత్త పుత్రుడి పార్టీని రౌడీసేనగా మార్చేశారని ఆరోపించారు. వీరు గతంలో కలిసి చేసిన పాలనను రాష్ట్ర ప్రజలంతా ఇదేం ఖర్మ అనుకున్నారని, అందుకే 2019లో దత్త పుత్రుడు, సొంత పుత్రుడు ఇద్దర్నీ అన్నీ చోట్లా ఓడగొట్టారని గుర్తు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో సీఎం వైఎస్ జగన్ పర్యటించారు. ఈ సందర్భంగా జగన్ రూ.3,300 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.మనం చేసిన ఇంటింటి అభివృద్ధిని గుర్తించి ప్రజలు.. ప్రతి ఒక ఉప ఎన్నికలోనూ, జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. చివరికి కుప్పం మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లోనూ టీడీపీని చిత్తుగా ఓడించారని ఎద్దేవా చేశారు. దీంతో మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా బాయ్ బాయ్ బాబు అని చెప్పారని అన్నారు. ఇదేం ఖర్మరా బాబూ అని చంద్రబాబు తలపట్టుకొని, ఆయన పుత్రుడు, దత్త పుత్రుడు కూడా ఇదేం ఖర్మరా బాబూ అనుకుంటున్నారని విమర్శలు చేశారు. 1995లో కూడా ఎన్టీఆర్ వెన్నుపోటుకు గురైన సమయంలో ఇదేం ఖర్మరా బాబూ అనుకొని ఉంటారని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారు మన రాజకీయాల్లో ఉండడం ఇదేం ఖర్మరా బాబూ అని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారని అన్నారు.తాను రాజకీయాల్లో ఉండాలంటే, తర్వాతి అసెంబ్లీకి వెళ్లాలంటే.. గెలిపించాలని అవే తనకు చివరి ఎన్నికలు అని చంద్రబాబు అన్న విషయాన్ని జగన్ గుర్తు చేశారు. తాను కుప్పంలోనే గెలవలేనన్న భయం, నిరాశ చంద్రబాబుకు ఉందని, ప్రతి మాటలోనూ, చేష్టలోనూ భయం కనిపిస్తోందని అన్నారు." ఇలాంటి మనుషుల్ని చూసినప్పుడు సెల్ ఫోన్ టవరెక్కి దూకుతామని బెదిరించేవాళ్లు, పురుగులమందు తాగుతామనేవాళ్లు, రైలు కింద తలపెడతామనే వాళ్లు గుర్తుకొస్తున్నారు. అధికార భగ్న ప్రేమికుడు ఇదే రీతిలో రాష్ట్ర ప్రజల్ని బెదిరిస్తున్నారు. ఏ మంచి చేయని వ్యక్తికి ఎందుకు ఓటు వేయాలో చంద్రబాబు చెప్పరు. ఇలాంటి వారికి ప్రజల గుండెల్లో స్థానం ఉండదు. కేవలం వాళ్లకి సంబంధించిన నాలుగు పేపర్లు, నాలుగు ఛానెళ్లతో కలిసి దోచుకో, పంచుకో తినుకో అని ఒప్పందం చేసుకుంటార న్నారు


## రాజీవ్ హత్య కేసు దోషుల విడుదలపై కాంగ్రెస్ రివ్యూ పిటిషన్..!



రాజీవ్ గాంధీ హత్య కేసు దోషుల విడుదలపై కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయనున్నది. దివంగత ప్రధాని హత్య కేసులో ప్రేమయం ఉన్న ఆరుగురు దోషులను విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాలను సవాల్ చేసేందుకు కాంగ్రెస్ సన్నద్ధమవుతున్నది. వారం రోజుల్లో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకు ముందు కేంద్ర ప్రభుత్వం సైతం మాజీ ప్రధాని హత్య కేసు దోషుల విడుదలపై రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో 31 సంవత్సరాల పాటు జైలు జీవితం గడుపుతున్న ఆరుగురు దోషులను విడుదల చేయాలని ఈ నెల 11న సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. నిందితులు 30 సంవత్సరాలకుపైగా జైలు జీవితం గడిపారని, సత్ప్రవర్తనను పరిగణలోకి తీసుకొని నేరస్తుల శిక్షను తగ్గించాలని తమిళనాడు ప్రభుత్వం చేసిన సిఫారసు మేరకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో నళిని శ్రీహరన్‌తో పాటు ఆర్‌పీ రవిచంద్రన్, సంతన్, మురుగన్, రాబర్ట్ పయస్, జయకుమార్ కోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదలయ్యారు. గతేడాది మేలో మరో దోషి ఏజీ పెరారివాళన్‌ను సైతం సుప్రీంకోర్టు విడుదల చేసింది.1991 మే 21న తమిళనాడు శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ప్రచారంలో అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు. మహిళా ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చుకోగా.. ఘటనలో రాజీవ్ మృతి చెందారు. సదరు మహిళను ధనుగా గుర్తించారు. ఈ కేసులో పెరారివాళన్, మురుగన్, సంతన్, రవిచంద్రన్, రాబర్ట్ పాయస్, జయకుమార్, నళిని శ్రీహరన్‌లతో సహా పలువురిని నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ఏడుగురి నిందితులకు టాడాకోర్టు ఉరిశిక్ష విధించగా.. ఆ తర్వాత జీవిత ఖైదుగా మార్చగా.. 30 సంవత్సరాలకుపైగా జైలుజీవితం అనుభవించారు.

### కిలాడి డ్రామూ! జనం దేనితో నవ్వుతారో కూడా ఆలోచించవా?: విజయసాయిరెడ్డి

అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈనాడు పత్రికపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఈనాడులో అమరావతిని ఉద్దేశిస్తూ ప్రచురితమైన వార్త క్లిప్‌న్ ట్విటర్‌లో షేర్ చూస్తూ ఎల్లోమీడియాపై విరుచుకుపడ్డారు. 'ఒరేయ్ కిలాడి డ్రామూ! అమరావతి ఆగిపోవడంతో రాష్ట్రంలో ప్రజలు పిల్లల్ని కనడం ఆపేశారా? నీ పేపర్ చూసి జనం దేనితో నవ్వుతారో కూడా ఆలోచించవా? నీలో పచ్చ కుల పైత్యం బాగా ముదిరి పోయింది. మోకాలికి బోడి గుండుకు లింక్ పెడుతూ గాలి వార్తలు రాయడానికి అలవాటు పడ్డావు.' అని ట్వీట్ చేశారు.



## ప్రపంచ దేశాలకు దిక్సూచిలా భారత్



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయాలు ఆకట్టుకున్నాయి

ప్రపంచ పెద్దన్నలా ప్రధాని మోడీ

కీలకం కానున్న భారతదేశం-అమెరికా దౌత్య సంబంధాలు

వైట్‌హౌస్ కీలక అధికారి ప్రకటన

వైట్‌హౌస్, నవంబర్21: ప్రపంచ దేశాలకు భారత్ దిక్సూచిలా మారేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలను ఆకట్టుకుంటున్నాయి. ప్రపంచ పెద్దన్నలా ప్రధాని మోడీ.. కీలక విషయల్లో ముందడుగు వేయడం.. పలు అంతర్జాతీయ సమస్యలను ప్రపంచ వేదికలపై ప్రస్తావించడం.. లాంటి పరిణామాలతో పెద్ద దేశాలు సైతం ఆలోచనాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. ఈ క్రమంలో అగ్రరాజ్యం అమెరికా సైతం మరికొన్ని కీలక అంశాల్లో భారత్‌తో దోస్తీకి ఉవ్విళ్లూరుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. ప్రపంచ వేదికలపై ప్రధాని మోడీ మేనియా మార్మోగుతోంది. మోడీతో మాట్లాడేందుకు.. భారత్‌తో దోస్తీకి ప్రపంచ నాయకుల ఉ చ్చుకతే దీనికి నిదర్శనం.. ఈ క్రమంలో అమెరికా సైతం భారత్ తో సంబంధాలను మరింత మెరుగుపర్చేందుకు ఆసక్తిచూపుతోంది. భారతదేశం-అమెరికా సంబంధాల చరిత్రలో 2022 సంవత్సరం కీలకం కానుంది.. వచ్చే సంవత్సరం 2023లో దౌత్య సంబంధాలు అగ్రభాగాన ఉంటాయని స్వయంగా వైట్ హౌస్ ఉన్నతాధికారి ఒకరు చెప్పడం ఆసక్తికరంగా మారింది. జో బైడెన్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం భారత్ తో బంధాన్ని అత్యంత కీలక సంబంధాలలో ఒకటిగా చూస్తుందని వైట్‌హౌస్ కీలక అధికారి స్పష్టంచేశారు. ఇండోనేషియాలోని బాలి ప్రావిన్స్‌లో ఇటీవల ముగిసిన %+%-20 సమ్మిట్ ముగింపులో విడుదల చేసిన 'ఉమ్మడి ప్రకటన' ఏకాభిప్రాయాన్ని ఏర్పరచడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలక పాత్ర పోషించినందుకు ప్రిన్సిపల్ డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జోన్ ఫైనర్ కూడా ప్రశంసించారు. ప్రెసిడెంట్ జోబైడెన్.. ప్రధాని మోడీ మధ్య జరిగిన చర్చలు దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. "యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్ బిడెన్.. ప్రపంచవ్యాప్తంగా భాగస్వాముల కోసం చూస్తున్నప్పుడు.. అదేవిధంగా కష్టాల్లో సహాయపడే భాగస్వాముల కోసం వెతుకుతున్నప్పుడు.. గ్లోబల్ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడంలో నిజంగా సహాయపడింది భారతదేశమే.. ఆ జాబితాలో ప్రధాని మోడీ అగ్రభాగాన ఉన్నారు." అని పేర్కొన్నారు. ఆదివారం జరిగిన భారతీయ-అమెరికన్ల సమావేశంలో ఫైనర్ ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత సంతతికి చెందిన కీలక నాయకులు సహా.. ఇండో అమెరికన్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జోన్ ఫైనర్ మాట్లాడుతూ.. "మేము %+%-20 సదస్సు సమయంలో చూశాము.. ఇక్కడ అన్ని దేశాల సమూహం మధ్య ఉమ్మడి ప్రకటన గురించి ఆలోచించాం.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు.. అదేవిధంగా పనిలో ఏకాభిప్రాయాన్ని ఏర్పరచడంలో ఆయన పోషించిన పాత్ర కీలకం.. అణు సమస్యలకు సంబంధించి పెరుగుతున్న ప్రమాదాన్ని ఎత్తిచూపేందుకు భారత ప్రభుత్వం కృషి చేసింది" అని ఆయన పేర్కొన్నారు. అమెరికా-భారత్ సంబంధాలలో 2022 చాలా పెద్దది.. 2023లో సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నామని తెలిపారు.

## టీడీపీ అధినేత చంద్రబాబుపై తమ్ముళ్ళ ఒత్తిడి

వచ్చే ఎన్నికలకు సంబంధించి టికెట్లు ఇప్పుడే ప్రకటించాలని డిమాండ్

అమరావతి నవంబర్ 21 టీడీపీ అధినేత చంద్రబాబుపై మరో ఒత్తిడి పెరిగింది. వచ్చే ఎన్నికలకు సంబంధించి టికెట్లు ఇప్పుడు ప్రకటించాలని టీడీపీ సీనియర్లు చంద్రబాబుపై ఒత్తిడి పెంచేశారు. ఎన్నికలకు ఏడాది ముందైనా టికెట్ల వ్యవహారం తేల్చేయాలని సీనియర్ నాయకుడు మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు చంద్రబాబును డిమాండ్ చేసినంత పనిచేశారు. అంతేకాదు..పనిచేయకపోతే తనకు కూడా టికెట్ వద్దంటూ.. బాబు మనసులో మాటను తెలుసుకునే వ్యూహంతోముందుకు సాగారు.తాజాగా జరిగిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆద్యంతం చంద్రబాబు నుంచి నేతల వరకు కూడా సీరియస్గానే కొన్ని విషయాలపై చర్చ జరిగింది. ఈ క్రమంలో యనమల సహా అయ్యన్న వరకు కూడా టికెట్ల అంశాన్ని ప్రస్తావించారు. అయితే గత ఎన్నికల్లో గెలిచినవారు మాత్రం సైలెంట్గా ఉంటే.. ఓడిపోయిన నాయకులు మాత్రం టికెట్లపై డిమాండ్ తెరమీదికి తీసుకురావడం గమనార్హం.దీంతో చంద్రబాబుకు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. అయితే నాయకుల అసలు విషయా న్ని కూడా చెప్పారు. "మీరు ఏమైనా అనుకోండి. మీడియా లేదుకాబట్టి.. ఇక్కడే చెబుతున్నా.వచ్చే ఎన్నికలకు సంబంధించి మీరు టికెట్లు కన్ఫర్మ్ చేయడానికి టైం తీసుకుంటే మనోళ్లు దారులు వెతుక్కునే పనిలో ఉన్నారు. మీరు నన్ను ఏమన్నా ఫర్వాలేదు. వాస్తవం ఇదే" అని అయ్యన్న కుండబద్దలు కొట్టారు.ఇక మరో ఇద్దరు నేతలు అవుననే అన్నారు. ఇప్పటికీ చాలా మంది నాయకులు చంద్రబాబు ఎంత చెబుతున్నా.. యాక్టివ్ కాలేకపోతున్నారు. అంతేకాదు కార్యక్రమాలకు కూడా దూరంగా ఉన్నారు. దీనికి కారణం తమకు టికెట్ వస్తుందోరాదో అనే బెంగ వల్లే.. అని చెప్పారు.పైగా వారు ఏమాత్రం అవకాశం చిక్కినా.. జనసేన లోకో.. మరో పార్టీలోకో జంప్ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. ఇలాంటివారిని కాపాడుకునేందుకు ఒక అడుగు ముందుకు వేయాల్సిన అవసరం ఉందనేది నేతల మాట. మరి బాబు ఏం చేస్తారో చూడాలి.

## జగన్ వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనం: నాదెండ్ల మనోహర్

అమరావతి: జనసేనపై నరసాపురంలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యల్ని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తీవ్రంగా ఖండిచారు.నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతున్న జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, వీర మహిళలు, జనసైనికులను జగన్ కించపర్చారని మండిపడ్డారు. సీఎం చేసిన వ్యాఖ్యలు ఆయనలోని అసహనం, ఆందోళనకు నిదర్శనమన్నారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా మనోహర్ పలు ప్రశ్నలు సంధించారు."మీరు రోడ్డున పడేసిన భవన నిర్మాణ కార్మికుల కోసం డొక్కా సీతమ్మ ఆహార శిబిరాలు ఏర్పాటు చేసినందుకు జనసేన రౌడీసేన అవుతుందా? మత్స్యకారులకు మీరు చేసిన మోసాన్ని గుర్తు చేసినందుకా? పేదల ఇళ్ల పేరిట చేసిన అవినీతిని వెలికి తీసినందుకా?మీ అసమర్థత వల్ల ఉసురు తీసుకున్న కౌలు రైతులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నందుకా? మీకు గుడ్ మార్నింగ్ చెప్పి రాష్ట్రంలో రోడ్ల దుస్థితిని తెలిపినందుకా? మీ సొంత జిల్లాలో వరద బాధితులను గాలికొదిలేసిన వాస్తవాన్ని ప్రపంచానికి చూపినందుకా? రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేదని గొంతెత్తినందుకా?" అని నాదెండ్ల నిలదీశారు.

## ఏఎంవీఐ నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేసిన హైకోర్టు

అమరావతి: ఏపీపీఎస్సీ విడుదల చేసిన సహాయ మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ) నోటిఫికేషన్‌ను ఏపీ హైకోర్టు తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.ఈ మేరకు ఉన్నత న్యా?యస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రశ్నపత్రం ఆంగ్లంలోనే ఉంటుందన్న ప్రకటనపై తూర్పుగోదావరి జిల్లా వాసి కాశీ ప్రసన్నకుమార్ హైకోర్టును ఆశ్రయించారు.కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ప్రశ్నపత్రం ఇస్తామనడాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రశ్నపత్రం ఆంగ్లంలోనే ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమంటూ ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. న్యాయవాది వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేసింది.



## ఏపీలో విధ్వంశం పాలన నడుస్తుంది

సిపిఐ రామకృష్ణ ధ్వజం

విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ పాలన రాక్షస రాజ్యం తలపిస్తుంది.. నాలుగు సంవత్సరాలు కాలంలో అభివృద్ధి సూన్యం.. విధ్వంశంకు కేరఫ్ ఆంధ్రప్రదేశ్ అని చెప్పవచ్చని సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి తో సహా వైసీపీ నాయకులు గొప్పులు చెప్పుకోవడం తప్ప ఏ ఒక్క రంగం బాగుపడిందా అని చెప్పండి... జగన్ వైసీపీ పార్టీ నాయకులు అభివృద్ధి చెందారు తప్ప ఈ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని సిపిఐ నాయకులు హెద్దెవా చేశారు..అనంతపురం లో పరిశ్రమలు లేకుండా చేస్తున్నారు కియా జాకీ పరిశ్రమలు వంటివి కూడా వుండ నివ్వకుండ చేస్తున్నారు,జాకీ పరిశ్రమకి 10 కోట్లు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అడిగాడు అని పరిశ్రమలు రాలేదు.

# సంపాదకీయం

మంగళవారం 22-11-2022

## ఐటీ రంగానికి పొంచి ఉన్న ప్రమాదం...

కరోనా కారణంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి. ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. చాలా మంది అనాథలుగా మారారు. ఇంతటి క్లిష్ట సమయంలోనూ ఒక వెలుగు వెలిగింది ఐటీ రంగం మాత్రమే. ఈ సమయంలో ఐటీ రంగం ఎన్నో కొత్త నియామకాలు చేపట్టి ఉద్యోగులకు ప్రోత్సాహకాలు అందించింది. ప్రాంగణ నియామకాలతోనూ కొత్తవారికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఇంతటి ప్రగతి సాధించిన ఐటీ రంగం నేడు తీవ్ర సంక్షోభంతో అతలాకుతలమయ్యే ప్రమాదం పొంచి ఉంది. మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.ఐటీ రంగం కుదేలవ్వడానికి ప్రధాన కారణం అధిక ద్రవ్యోల్బణం. దీనిని అదుపు చేసేందుకు, ద్రవ్య చలామణిని అరికట్టేందుకు తొలుత అమెరికా కేంద్ర బ్యాంక్ వడ్డీ రేట్లు పెంచింది. ఇదే విధానాన్ని ఇతర దేశాలూ అనుసరిస్తున్నాయి. మన రిజర్వు బ్యాంకు సైతం వడ్డీ రేట్లను పెంచింది. దీనికి తోడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతోనూ ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తుందనే భయం పెరిగింది. ఆ సంకేతాలు రోజురోజుకూ ఉధృతమవుతూ వస్తున్నాయి. ఇలానే జరిగితే ముమ్ముందు ఐటీ రంగంలో 2008 నాటి గడ్డు పరిస్థితి పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి రానున్న ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు ఉంటుందని సీఈఓలు హెచ్చరిస్తున్నారు.ఈ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని టెక్ కంపెనీలు ఇప్పటికే దిద్దుబాటు చర్యలు మొదలెట్టాయి. వ్యయ నియంత్రణకు విభిన్న మార్గాలు అమలు పరుస్తూ కంపెనీల ఉనికిని కాపాడుకోవడానికి సతమతమవుతున్నాయి. పలు కంపెనీలు ఉద్యోగులను తొలగించడం, కొత్త నియామకాలు నిలిపేయడం, మూన్ లైటింగ్ పేర ఉద్యోగులను తీసివేయడం, కొత్త నియామకాల కోసం ఆఫర్ లెటర్ ఇచ్చినా వేరొక జాబ్ చూసుకోమని చెప్పడం, ఇచ్చిన లెటర్లను సైతం వెనుకకు తీసుకోవడం చేస్తున్నాయి. హెచ్చువేతనాలలో కోత పెడుతూ ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఐటీ బూమ్ ఉన్న సమయంలో కనిపించని లోపాలు కంపెనీలకు ఇప్పుడు కనిపించడం ఆశ్చర్యకరం. అమెరికాలో టెక్ కంపెనీలు దాదాపు 45 వేల మందిని తొలగించినట్లు తెలుస్తున్నది.మన దేశ ఐటీ రంగానికి రానున్నది గడ్డుకాలమే అంటున్నారు. భారత ఐటీ రంగం దాదాపు విదేశీ మార్కెట్లపై ఆధారపడి ఉంటుంది. వారే పెద్ద ఎత్తున ఆర్డర్లు ఇస్తారు. వారి పరిస్థితే సరిగా లేకపోతే ఆర్డర్లు ఎలా ఇస్తారనే ప్రశ్న ఎదురవుతున్నది. మన దేశ ఐటీ కంపెనీ రెవెన్యూలో దాదాపు 80 శాతం ఉత్తర అమెరికా, యూరోపియన్ మార్కెట్ల నుంచే వస్తుంది. ఇప్పుడు వారి కంపెనీలు దెబ్బతింటే ఇక్కడి కంపెనీలు ప్రభావితమవుతాయి. అందుకే ముందు జాగ్రత్తగా దేశీయ కంపెనీలైన టీసీఎస్, విప్రో, టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, వంటి కంపెనీలు వివిధ కారణాలతో ఉద్యోగులను తొలగిస్తున్నారని చెబుతున్నారు. గత అక్టోబర్‌తో పోలిస్తే 18 శాతం నియామకాలు తగ్గాయని నివేదికలు తెలుపుతున్నాయి. 2008లో గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ (జీఎఫ్‌సీ) వచ్చినప్పుడు వేలాది మంది ఐటీ ఉద్యోగులు రోడ్డుమీద పడ్డారు. ఇప్పుడు అదే పరిస్థితి వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.వివిధ దేశాల మాంద్యం ప్రభావం మన దేశంపై ఉండకపోవచ్చని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గతంలో మాంద్యం నుంచి కోలుకున్నా ఈసారి పరిస్థితి అలా ఉండదనే భావన ఉంది. ఖర్చు తగ్గించుకోవడంలో భాగంగా ఆటోమేషన్, రోబోటైజేషన్ వైపు ఐటీ రంగం మళ్లే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఐటీ ఉద్యోగుల మనుగడ, కొత్త కొలువులు కష్టమవుతాయి. ఈ పరిస్థితుల కారణంగానే. దేశ జీడీపీ 7.5 గా అంచనా వేసినా అది 6.5కి తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ సైతం 7.2 నుంచి 7 శాతానికి తగ్గించింది.ఇప్పటి పరిస్థితి కనీసంగా రెండు సంవత్సరాలు ఉండొచ్చని, ఇప్పటికే పెద్ద ఆర్డర్లు వచ్చి ఉన్న కంపెనీలకు కొంతవరకు మేలు కలుగుతుందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. కొన్ని కంపెనీలు మాత్రం పొదుపును పాటించడం ఆరంభించాయి. ప్రస్తుతం దేశంలో భయానక పరిస్థితులు లేవనేది మరో అభిప్రాయం. మాంద్యం రాకుండానూ ఉండవచ్చు. కరోనా కాలంలో కూడా డిజిటల్ ఎకో సిస్టం పెరుగుతూ వచ్చింది. అది ప్రస్తుత సంక్షోభాన్ని కొంత మేరకు అదిమి పెట్టడంలో సహాయపడుతుంది. ఐటీ రంగం త్వరలోనే కోలుకుని ఉజ్వల భవిష్యత్తు దిశగా ముందుకు పోవాలని ఆశిద్దాం.

## పిఠాపురంలో జనసేన రాజకీయం

కాకినాడ, నవంబర్ 21, పిఠాపురం జనసేనలో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా ఇక్కడి నుంచే పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్నా జనసేన సీటు కోసం మాత్రం రాజకీయ ఉద్దండులు చేతులు చాపుతున్నారు. రోజు రోజుకూ సీటు ఆశిస్తున్న వారి పేర్లు వింటుంటే ఆశ్చర్యం కలుగుతుంది. వైసీపీలో తాజాగా చక్రం తిప్పుతున్న నేతల బంధువులు, గతంలో టీడీపీలో చురుకుగా పని చేసి,శాసనసభకు కూడా వెళ్ళిన నేతలు, ఇలా ఎంతో కొంత ఇమేజ్ ఉన్న నాయకులు సీటు కోసం పరుగులెడుతున్నారు. చాలా మంది తరుచూ భాగ్యనగరం పయనమౌతున్నారు. అధినేత పవన్ దృష్టిలో పడేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఎలాగైనా పిఠాపురం సీటు తమకిస్తే గెలిచి వస్తామని అంటున్నారు. మాకినేడి శేషుకుమారి ఇక్కడ ఇన్చార్జిగా ఉన్నారు. గతంలో ఆమె పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే ఆమెకు జన బలం లేదని తాజా ఔత్సాహికుల వాదన.గండేపల్లి సూర్యవతి పిఠాపురం వైస్ చైర్మగా ఉన్నారు. ఆమె భర్త గండేపల్లి బాబీ వైసీపీలో కీలక నేత. ఇతన్ని సెకండ్ యంఎల్ఏ అని కూడా అంటారు. నియోజకవర్గంలో యంఎల్ఏ దొరబాబు తర్వాత అంతటి పవర్ ఉన్న నాయకుడు బాబీ. ప్రస్తుతం అతని అల్లుడు పిల్లా శ్రీధర్ పవన్ కళ్యాణ్‌ను కలిశారు. తన శ్రీమతి దీపకతో కలిసి పవన్ కళ్యాణ్‌ను కలవడం చర్చనీయాశమయింది. వచ్చే ఎన్నికల్లో సీటు కోసం శ్రీధర్ ప్రయత్నాలు చేస్తున్నారు. స్వతహాగా వైద్యుడైన శ్రీధర్ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు పెడుతున్నారు. ఇటీవల వనభోజనాలు పెట్టి చాలా సొమ్ములు ఖర్చు పెట్టారు. పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. దీంతో శ్రీధర్‌కు టికెట్ ఏమౌంతుందో అనే ఆసక్తి నెలకొంది.పిఠాపురం యంఎల్ఏ పెండెం దొరబాబు అల్లుడు కూడా పవన్ కళ్యాణ్‌తో టచ్‌లో ఉంటున్నారు. ఇతను కూడా టికెట్ రేసులో ఉన్నారు. వీలైతే కాకినాడ రూరల్ ఇవ్వాలని ఆయన పట్టుపడుతున్నారు.పూర్వం నుంచి టీడీపీలో ఆరితేరిన వర్మ 2014లో సీటు ఇవ్వకపోవడంపో స్వంతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. మంచి మెజార్టీతో గెలుపొందారు. ఈ తర్వాత టీడీపీ తీర్థ పుచ్చుకున్నారు. ప్రస్తుతం అదే పార్టీలో ఉంటున్న వర్మ సడన్‌గా హైదరాబాద్ వెళ్ళి పవన్‌ను కలిసినట్లు సమాచారం. నియోజక వర్గంలో 90 వేల మంది వరకు కాపులున్నారు. కావున ఎవరు సీటు తెచ్చుకున్నా జనసేన అభ్యర్థిగా గెలుపు ఖాయమని భావిస్తున్నారు. దీంతో ఇక్కడ డిమాండు పెరిగింది. ఈ నేపథ్యంలో వర్మ కూడా జనసేన వైపు చూస్తున్నారుగతం నుంచీ జనసేనలో ఉంటున్న మాకినేడి శేషుకుమారినకు అంత బలగం లేదని అంటున్నారు. కేడర్ తక్కువగా ఉందని అంటున్నారు.ఈ ప్రభావం గెలుపు ఓటముపై పడనుంది. అయితే భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

## కమలంతో కాపురం ఎలా



ఒంగోలు, నవంబర్ 21, జనసేన పార్టీ మాతోనే ఉంటుంది.. ఉండాలి " ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు కమాండింగ్ ప్రకటనలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేస్తామని కానీ.. వేరే పార్టీలతో పొత్తులు పెట్టుకుంటామని కానీ జనసేన చెప్పడం లేదు. పవన్ కల్యాణ్.. తన మానాన తాను రాజకీయం చేసుకుంది. వైసీపీ ముక్త ఏపీ అనే నినాదాన్ని వినిపిస్తున్నారు. మరో వైపు తెలుగుదేశం పార్టీ కూడా పొత్తుల గురించి మాట్లాడటం లేదు. ప్రభుత్వంపై అందరూ కలిసి పోరాడాలని అటు టీడీపీ..ఇటు జనసేన రెండూ చెబుతున్నాయి. కానీ ఎన్నికల్లో కలిసి పోటీ గురించి మాత్రం చెప్పడం లేదు. కానీ బీజేపీ మాత్రం ప్రభుత్వంపై పోరాటం గురించి చెప్పడం లేదు...కానీ జనసేన మాత్రం తమతోనే ఉంటుందని అదే పనిగా ప్రకటిస్తున్నారు. దీంతో అసలు బీజేపీ వైఖరి ఏమిటన్నది చర్చనీయాంశంగా మారింది. భారతీయ జనతా పార్టీకి ఏపీలో కనీస బలం లేదు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణలో ఉన్నటువంటి పరిస్థితే ఉన్నా... తెలంగాణలో ఆ పార్టీ పుంజుకుంది. కానీ ఏపీలో మాత్రం బీజేపీ కనీసం మెరుగుపడకపోగా.. నోటా కంటే ఎక్కువగా దిగజారిపోయింది. స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీతో అవగాహనతో ఒకటీ అరా గెల్చుకున్నారు. జనసేన మద్దతుతో తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల్లో పోటీ చేస్తే.. జనసేనకు వచ్చే ఓట్లు కూడా రాలేదన్న విశ్లేషణ ఉంది. ఈ కారణంగా పొత్తుల్లో బలం లేదన్న అభిప్రాయం ముందు నుంచి ఉంది. అదే సమయంలో జనసేన పార్టీని బీజేపీ ఎప్పుడూ కలుపుకోలేదు. బీజేపీ పెద్ద నేతలు ఎవరు వచ్చినా పవన్‌కు ఆహ్వానం లేదు. చివరికి మోదీ.. ఏపీకి వచ్చిన సందర్భంలో పిలిచి మాట్లాడారు. ప్రధాని కాక ముందు కలిశానని.. ఎనిమిదేళ్ల తర్వాత ఇప్పుడే పిలిచారని పవన్ కూడా అన్నారు. ఆ మీటింగ్ విశేషాలు సీక్రెట్‌గా ఉంచుతామని.. బయటకు చెప్పబోమని జనసేన నేతలంటున్నారు. కానీ బీజేపీ నేతలు మాత్రం... జనసేన తమతోనే ఉంటుందని.. టీడీపీతో వెళ్లదని.. ఈ మేరకు పవన్ మోదీకి చెప్పారని ప్రచారం ప్రారంభించేశారు. ఈ ప్రకటనలతో.. జనసేన పార్టీని ఇతర పార్టీలతో వెళ్లకుండా చేయడమే లక్ష్యంగా ఏపీ బీజేపీ నేతలు పని చేస్తున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. ఏ ఎన్నికలైనా అధికార పార్టీని కొనసాగించాలా వద్దా అనే ప్రాతిపదికన సాగుతాయి. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి మరో చాన్స్ ఇవ్వాలా ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలా అన్న దిశగా ప్రజలు తీర్పు చెబుతారు. బీజేపీ ఇప్పుడు ఏం చేస్తుందనేది ఇప్పుడు కీలకం. ఆ పార్టీ టార్గెట్ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని ఓడించడం కాకపోతే.. ఇతర పార్టీలతో కలిసే చాన్స్ ఉండదు. అదే సమయంలో తాము ఒక్కరమే కాకుండా.. జనసేన పార్టీని కూడా ఇతర పార్టీలతో కలవకుండా చేయాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఒక్క చాన్స్ నినాదానికి తాము మద్దతిస్తామని అంటున్నారు.అంటే ఎలాగైనా పవన్ ఇతర పార్టీలతో కలవకుండా చేయాలనుకుంటున్నారని ప్రస్ఫుటమవుతుంది. ప్రదానమంత్రి నరేంద్రమోడీ ఏపీ పర్యటనకు వస్తే వైఎస్ఆర్‌సీపీ నేతలే బాధ్యత తీసుకున్నారు. అదేమిటని కేంద్ర బీజేపీ అడగలేదు. రాష్ట్ర బీజేపీ నేతలు పట్టించుకోలేదు. తెలంగాణలో సమయం లేకపోయినా ఎయిర్‌పోర్టులో కార్యకర్తల మీటింగ్ పెట్టి తెలంగాణ సర్కార్‌పై విరుచుకుపడిన మోదీ.. ఏపీలో మాత్రం రోడ్ షో నిర్వహించారు కానీ ఏపీ సర్కార్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మోదీ పర్యటన తర్వాత బీజేపీ నేతలు మరింత దూకుడుగా.. వ్యవహరిస్తున్నారు. పవన్ కల్యాణ్ మాతోనే ఉంటాడు.. కలిసి పోటీ చేస్తామని చెబుతున్నారు. కానీ జనసేన మాత్రం.. వైఎస్ఆర్‌సీపీ ముక్త ఏపీనే తమ లక్ష్యమని మరోసారి చెప్పింది. ఏపీలో బీజేపీ ఎదగలేకపోవడానికి ప్రధాన కారణం... సొంత విధానం లేకపోవడమే. అధికార పార్టీకో.. ప్రతిపక్ష పార్టీకో మద్దతుగా ఉండే నేతలే ఎక్కువగా ఉంటారు. కంప్లీట్ బీజేపీ అన్న నేతలు ఉన్నా.. వారికి వాయిస్‌తక్కువగా ఉంటుంది. ఇప్పుడు ప్రో వైసీపీ అని పేరున్న నేతల చేతుల్లో బీజేపీ ఉండటంవల్లఈపరిస్థితిఉందంటున్నారు

## ఏపీ మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్



తిరుపతి, నవంబర్ 21, ఇంత కాలం ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోని వైసీపీ సర్కార్ ఎట్టకేలకు మద్యం షాపుల్లో డిజిటల్ చెల్లింపులకు ఓకే చెప్పింది. 2014 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం అంటూ హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాకా.. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వ వ్యాపారంగా మార్చేశారు. ప్రజలలో మద్యం అలవాటు మాన్పించడానికే అంటూ మద్యం ధరలను విపరీతంగా పెంచేశారు. ఇక ప్రభుత్వ మద్యం దుకాణాల సంఖ్యను కూడా క్రమంగా తగ్గించుకుంటూ వస్తానంటూ కొత్త విధానాన్ని ప్రకటించారు.కొత్త కొత్త బ్రాండ్లను తీసుకువచ్చారు. దీంతో ధర ఎక్కువ, నాణ్యత తక్కువ అంటూ విమర్శలు వెల్లువెత్తాయి. మద్యం ఆదాయాన్ని పెంచుకోవడం కోసమే ధరలు పెంచేశారన్న ఆరోపణలూ వెల్లువెత్తాయి. అన్నిటికీ మించి అన్ని చోట్ల చెల్లింపులు డిజిటల్ రూపంలో జరగడానికి లేని అభ్యంతరం ఒక్క మద్యం దుకాణాల్లోనే ఎందుకన్న ప్రశ్నలూ తలెత్తాయి. మద్యం దుకాణాల్లో డిజిటల్, ఆన్ లైన్ పేమెంట్లకు వీల్లేదన్న ఆంక్షలపై విమర్శలే కాదు అనుమానాలూ వ్యక్తమయ్యాయి. నిత్యం కోట్ల రూపాయలు క్యాష్ ట్రాన్సాక్షన్స్ జరిగే మద్యం వ్యాపారంలో డిజిటల్ చెల్లింపుకు ఎందుకు అనుమతించడం లేదన్న ప్రశ్నలూ వెల్లువెత్తాయి. ఎందుకంటే మద్యం దుకాణాలన్నీ ప్రభుత్వానివే అయినా..సరఫరా.. తయారీ.. మొత్తం వైసీపీ నేతల గుప్పిట్లో ఉంది. మద్యం దుకాణాల్లో నగదు లావాదేవాలకు మాత్రమే అనుమతి అంటూ ప్రభుత్వం చెబుతుండటంతో.. ఆ సొమ్మంతా ఎక్కడకు పోతోందన్న అనుమానాలు పొడసూపాయి. ఈ సొమ్మ బ్లాక్ మనీగా తరలిపోతోందని విమర్శలూ ఉన్నాయి. ఇక బేగం పేట విమానాశ్రయం నుంచి ప్రైవేట్ చార్టర్డ్ విమానాల్లో పెద్ద మొత్తంలో సొమ్ము తరలించారని ఢిల్లీ మద్యం స్కాం దర్యాప్తు చేస్తున్న ఈడీ దర్యాప్తులో తేలడంతో ఏపీలో మద్యం సొమ్మను కూడా అలాగే తరలిస్తున్నారంటూ విపక్షాలు విమర్శలు గుప్పించాయి. గన్నవరం ఎయిర్ పోర్ట్, విశాఖ పాత విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించిన చార్టర్ట్ ఫ్లైట్ల గుట్టు కూడా బయట పెట్టాలంటూ తెలుగుదేశం అధికార ప్రతినిధి పట్టాభి డిమాండ్ చేశారు.బేగంపేట విమానాశ్రయం నుంచి సొమ్ము తరలింపునకు ఉపయోగించిన చార్టర్డ్ విమానాలు ఢిల్లీ మద్యం స్కాంలో అరెస్టయిన అరబిందో డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి భార్య అనికా టేక్రీవాల్ రెడ్డికి చెందిన జెట్ సెట్ గో సంస్థకు చెందినవని ఈడీ అనుమానిస్తున్న నేపథ్యంలో జగన్ సర్కార్ పై విమర్శల దాడి జరిగింది. శరత్ చంద్రారెడ్డి వైసీపీ పెద్దలకు అత్యంత సన్నిహితుడు.. వైసీపీ ఎంపి విజయసాయి రెడ్డి అల్లుడి అన్న కావడం.. అంతకంటే ముందే.. జగన్ అక్రమాస్తుల కేసులో నిందితుడు కావడంతో జగన్ సర్కార్ డిఫెన్స్ లో పడింది. దీంతో గత్యంతరం లేకనే మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్స్ కు కూడా అనుమతి ఇస్తామని ప్రకటించింది. ఏపీలోని మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్లను అనుమతిస్తామని ప్రకటించింది. ఇప్పటి దాకా అనుమతించని డిజిటల్ పేమెంట్లకు ఇప్పుడెందుకు అనుమతిస్తున్నారన్న ప్రశ్నకు షాపుల్లో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తేలిందనీ, దానిని అరికట్టేందుకేననీ బదులిస్తోంది.ఇంత కాలం ఆ విషయాన్ని గుర్తించలేదా అన్న ప్రశ్నకు మాత్రం ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదు. పోనీ సిబ్బంది చేతివాటానికి అవకాశం లేకుండా మద్యం దుకాణాల్లో పూర్తిగా డిజిటల్ పేమెంట్సే అంటున్నారా అంటే అదీ లేదు. నగదు చెల్లింపులకూ చాన్స్ ఉంటుందంటున్నారు. అంటే సిబ్బంది చేతి వాటానికి భయపడే డిజిటల్ పేమెంట్స్ కు అనుమతి ఇస్తున్నామన్న మాట పూర్తిగా వాస్తవం కాదన్న మాట. విమర్శలకు తలొగ్గే ఆ నిర్ణయం తీసుకున్నారని అర్థమౌతోంది. కానీ డిజిటల్ పేమెంట్స్ అని బయటకు చెప్పినా అది నామ్ కే వాస్తే అమలు చేస్తారనీ, సాంకేతిక సమస్య సహా పలు రకాల సాకులతో మద్యం దుకాణాల్లో నగదు చెల్లింపులకే పట్టుబట్టే అవకాశాలే మెండుగా ఉన్నాయనీ పరిశీలకులు అంటున్నారు

## చంద్రబాబుకు 3 రాజధానుల సెగ..?

కర్నూలు, నవంబర్ 21, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును ఇక మూడు రాజధానులతో అడ్డుకునే ప్రయత్నం జరుగుతున్నట్లే కనిపిస్తుంది. ఆయన పర్యటనల్లో నిరసనల సెగ కన్పించడానికి ఇదే కారణంగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఇకపై చంద్రబాబు రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటిస్తే నిరసనల సెగ వెల్లువెత్తే అవకాశాలున్నాయన్నది ఆ పార్టీ నేతలు కూడా అంచనా వేస్తున్నారు. ఆ నిరసనలు చేసేది వైసీపీ కార్యకర్తలా? లేక స్వచ్ఛందంగా ప్రజలు వచ్చి చేస్తున్నారా? అన్నది పక్కన పెడితే ఆయన పర్యటనల్లో మూడు రాజధానులకు అడ్డుపడవద్దంటూ నినాదాలు మాత్రం చోటు చేసుకోవడం ఖాయంగా కనిపిస్తుంది. జగన్ మూడు రాజధానుల ప్రతిపాదనను తెచ్చి దాదాపు మూడేళ్లవుతుంది. అయితే ఇప్పటి వరకూ దాని ఏర్పాటు సాధ్యం కాలేదు. న్యాయస్థానాల నుంచి అడ్డంకులు కావచ్చు. విధానపరమైన నిర్ణయాల్లో జాప్యం కావచ్చు. మూడు రాజధానులు మాత్రం ఇంకా ఏర్పాటు కాలేదు. కానీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో మాత్రం అధికార వైసీపీ దీనిని సెంటిమెంట్ గా ప్రజల్లోకి తీసుకెళ్లనుందని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. గతంలోనూ చంద్రబాబు రాయలసీమ, ఉత్తరాంధ్రల్లో పర్యటించినప్పుడు ఇలాంటి నిరసనలు ఎదురుకాలేదు. ఆయన అనంతపురం, కడప, చిత్తూరు, అనకాపల్లి, విజయనగరం వంటి జిల్లాల్లో బాదుడే బాదుడే కార్యక్రమంలోనూ, మినీ మహానాడు ప్రోగ్రాంలోనూ పాల్గొన్నారు. జగన్ సొంత జిల్లా కడపలోనే చంద్రబాబుకు ఘనస్వాగతం లభించింది. అలాగే చిత్తూరు, అనంతపురం, అనకాపల్లి కార్యక్రమాలు సక్సెస్ అయ్యాయి. అప్పుడు ఇలాంటి నిరసనలు ఎక్కడా కన్పించలేదు. విన్పించలేదు. కానీ రెండు రోజుల క్రితం జరిగిన కర్నూలు జిల్లా పర్యటనలో మాత్రం చంద్రబాబుకు ఘాటు నిరసనలు ఎదురయ్యాయి. బీజేపీ కార్యకర్తలు కూడా కొన్ని చోట్ల ఆయన పర్యటనలో మూడు రాజధానులపై సమాధానం చెప్పాలని ప్రశ్నించారంటే అర్థం చేసుకోవచ్చు. రానున్న కాలంలో ఇలాంటి నిరసనలు చంద్రబాబుకు ఎక్కువగా వినిపిస్తాయని చెప్పాలి. చంద్రబాబుకే కాదు పార్టీ యువనేత లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు కూడా ఈ నిరసనలు ఖచ్చితంగా కనిపిస్తాయని టీడీపీ అంచనా వేస్తుంది. దీనికి విరుగుడుగా ఏం చేయాలన్న దానిపై నిన్న జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు చర్చించినట్లు తెలిసింది. పార్టీ నేతలు నిరసనలు తెలియజేసే వారిని గుర్తించి వెంటనే మీడియా ద్వారా వారు ఏ పార్టీకి చెందిన వారో ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అమరావతి రాజధాని రైతుల పాదయాత్ర కూడా అదే మాదిరి అడ్డుకున్నారని, దీనిపై పార్టీ అగ్రనాయకత్వం పర్యటించేటప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించినట్లు చెబుతున్నారు. మరి రానున్న కాలంలో చంద్రబాబు పర్యటనలన్నీ టెన్షన్ ల మధ్యనే కొనసాగుతాయని చెప్పక తప్పదు

## మోసానికి గురవుతున్న అన్నదాత

కాకినాడ, నవంబర్ 21, తేమ శాతం సాకుతో అన్నదాత పచ్చి మోసానికి గురవుతున్నాడు. చిరు జల్లులు పడినా తేమ శాతమే.. చలి గాలులు ఎక్కువైనా తేమ శాతమే. ఆఖరికి మంచు కురిసినా తేమ శాతమే అంటున్నారు. అన్నదాతకు రావాల్సిన సొమ్ముల్లో కోత విధిస్తున్నారు. కౌలు రైతులయితే అడ్డంగా నష్ట పోతున్నారు. రవాణా చార్జీల పేరిట ముందుగా సొమ్ములు వసూలు చేస్తున్నారు. ఆ తర్వాత తీరుబడిగా డబ్బులిస్తామంటున్నారు. ట్రాక్టరులో పది బస్తాలకు తేమ శాతం పెరిగితే చాలు మొత్తం బస్తాలకు కోత విధిస్తున్నారు. ఈ పరిణామంలో మిల్లర్లు,అధికారులు కుమ్మక్కవుతున్నారు. దీంతో అన్నదాత నష్టబోతున్నాడు. మేము వ్యవసాయాలు పండించలేమని తేల్చి చెబుతున్నాడు అన్నదాత.ప్రస్తుతం వాతావరణం చాలా చల్లగా ఉంటుంది. మంచుకూడా కురుస్తుంది. మాసూళ్ళైన ధాన్యాన్ని రైతులు ఆరబెడుతున్నారు. అయితే చలి వాతావరణం వల్ల సరిగా ఆరడం లేదు. దీంతో ముంచులో కూడా ధాన్యం తడుస్తుంది. దీన్నే అధికారులు అవకాశంగా తీసుకుంటున్నారు. వాస్తవానికి 17 శాతం తేమ ఉంటే 75 కిలోల బస్తాకు రూ.1535 ఇవ్వాల్సి ఉంది. కానీ ప్రస్తుత తరుణంలో తేమ శాతం పెరిగిందని బస్తాకు 300 నుంచి 500 దాకా కోత పెడుతున్నారు.వాస్తవానికి మాసూళ్ళ సమయంలో రైతుకు సకల సదుపాయాలు ప్రభుత్వమే కల్పించాలి. ధాన్యం నిల్వ ఉంచుకొనేందుకు గోదాములు, ఆరబెట్టుకునేందుకు కళ్లాము ఏర్పాటు చేయాలి. కానీ అవేవీ లేక పోవడంతో ప్రధాన రోడ్లపైనే ఆరబెట్టుకుంటున్నారు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొద్ది జల్లులకే ధాన్యం తడిసి పోతుంది.బస్తాకు 19 రూపాయిలు రవాణా ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. అయితే ముందుగా రైతును పెట్టుబడి పెట్టమంటుంది.తర్వాత ఆయా సొమ్ములు ట్రాక్టరు యజమాని ఖాతాలో పడుతున్నాయి. అయితే రైతు నిత్యం ట్రాక్టరు యజమాని చుట్టూ తిరగాల్సి ఉంది.కౌలు రైతు అసలు రైతుకు శిస్తు ఇవ్వాలి. గోదావరి జిల్లాల్లో ఎకరాకు 30 బస్తాల శిస్తు ఇస్తున్నారు. అయితే నిబంధనల రిత్యా రైతు సొమ్ములో ఎంత కోత పడినా అసలు రైతుకు అవసరం లేదు. ఒప్పందం ప్రకారం శిస్తు ఇవ్వాల్సిందే. దీంతో కౌలు రైతు దారుణంగా నష్టబోతున్నాడు.గ్రామాల్లో ఉమ్మడిగా ట్రాక్టరు పెట్టుకుని ఎగుమతి చేసుకుంటున్నాం. అందులో అనుకోకుండా పది బస్తాల్లో తేమ శాతం పెరిగితే మొత్తం ట్రాక్టరులో ఉన్న అన్నింటికి కోత పెడుతున్నారు. దీంతో చాలా నష్టబోతున్నామన్నారు.

## పోరాటానికి సిద్ధమవుతున్న సర్పంచ్ లు

విజయవాడ, నవంబర్ 21, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడేందుకు సర్పంచులు సిద్ధమయ్యారు. తమకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు చేస్తున్న సర్పంచులు ఆ నిధులు తిరిగి పంచాయతీలకు ఖర్చు పెట్టే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు. 8 వేల 660 కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులను తిరిగి పంచాయతీల ఖాతాలకు జమ చేసే దాకా పోరాటం చేస్తామని వెల్లడించారు. తిరుపతి నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశంలో సర్పంచులు నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలో జరిగిన పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2 రోజుల్లో 12 తీర్మానాలను సర్పంచులు ఆమోదించారు. దారి మళ్లించిన నిధులను తిరిగి పంచాయతీలకు ఇచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మనసు మార్చాలని తిరుమల శ్రీవారిని కోరుతూ ఈ నెల ఆఖరులో తిరుపతి నుంచి తిరుమల కొండపైకి కాలి నడకన వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు వచ్చే నెలలో అన్ని రాజకీయ పార్టీలతో, సంఘాలతో విజయవాడలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని ఈ మేరకు సర్పంచులు ప్రకటన విడుదల చేశారు. ఈ అఖిలపక్ష సమావేశానికి సీఎం వైఎస్ జగన్ ను కూడా ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహా ఇతర పార్టీల నాయకులు అందరినీ ఈ సమావేశానికి ఆహ్వానించాలని ఛాంబర్ కమిటీ సమావేశంలో సర్పంచులు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి నుండి ప్రారంభించాలని తలపించిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రుల దృష్టికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సమస్యలను తీసుకువెళ్లాలని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంది.

# రాజకీయ వ్యూహాలు...

## ఏపీలో పొలిటికల్ హీట్

గుంటూరు, నవంబర్ 21, ఆంధ్ర ప్రదేశ్ లో పొత్తుపొడుపు ఊహాగానాలకు తాత్కాలికంగా తెరపడింది. మోదీతో భేటీ తరువాత జనసేనాని ఒంటరి పోరువైపే మొగ్గు చూపుతున్నారని పించేలా ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, ప్రసంగాలు ఉంటున్నాయి. అశేష సినీ ప్రేక్షక అభిమానుల దన్ను, జనాకర్షణ శక్తి ఉందేమో కానీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఉన్న రాజకీయ అనుభవం, కార్యదక్షత మాత్రం లేవని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక ముఖ్యమంత్రి జగన్ కు బలమైన రాజకీయ వారసత్వం ఉంది. ఆయనతో ఈ మూడున్నరేళ్ల పాలనలో జగన్ ప్రజాకర్షణ శక్తిని పూర్తిగా కోల్పోయాడని, వారసత్వ బలం ఆయనకు అండగా నిలిచే అవకాశమే లేదని కూడా పరిశీలకులు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలను కూడగట్టుకోవడానికి, ప్రజాభిమానాన్ని తనకు రాజకీయపరంగా అనుకూలంగా వినియోగించుకోవడానికి పవన్ కళ్యాణ్ చేపట్టిన జనవాణి కార్యక్రమం రాజకీయ నవీకరణలు వేగంగా మారిపోతున్నాయంటున్నారు. ఎన్నికలకు ఏడాదిన్నర సమయం ఉండగానే రాష్ట్రంలో రాజకీయ హీట్ పీక్స్ కు వెళ్లిపోవడానికి ఇది కూడా ఒక కారణమేనంటున్నారు. అయితే తన సినీ గ్లామర్ ను నమ్ముకుని పవన్ కళ్యాణ్ విజయంపై ధీమా పెంచుకోవడం అత్యాశే అవుతుందన్నది పరిశీలకుల విశ్లేషణ. ఎన్టీఆర్ సినిమాల నుంచి నేరుగా రాజకీయ రంగ ప్రవేశం చేసి కనీ వినీ ఎరుగని రీతిలో దశాబ్దాల కాంగ్రెస్ ఆధిపత్యానికి గండి కొట్టిన మాట వాస్తవమే కానీ, ఎన్టీఆర్ కరిష్మాకు ఏ విధంగా చూసినా పవన్ కళ్యాణ్ సరితూగరని పవన్ కళ్యాణ్ అభిమానులే చెబుతారు. అన్నిటినీ మించి మారిన రాజకీయ పరిస్థితులలో సినీ అభిమానం, ఆదరణ ఎన్నికల్లో ఓట్లుగా మారే అవకాశం ఎంత మాత్రం లేదని చెబుతున్నారు. ప్రజారాజ్యం స్థాపించిన చిరంజీవిని ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. అలాగే 2019 ఎన్నికలలో పవన్ కల్యాణ్ ఒంటరిగా ఎన్నికల బరిలోకి దిగి ఏం సాధించగలిగారని ప్రశ్నిస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్ ఒంటరి పోరు నిర్ణయం వైసీపీలో ఒకింత ఉత్సాహాన్నీ ఆనందాన్ని నింపుతున్న మాట వాస్తవమేనని చెబుతున్నారు. తెలుగుదేశం, జనసేనలు పొత్తు పెట్టుకుంటే మాత్రం వైసీపీకి చుక్కలేనని ఆ పార్టీ నేతలే అంటున్నారు. రాజకీయ విశ్లేషణలు సైతం ఆ దారిలోనే ఉన్నాయి. అయితే ఇక్కడ ఒక సారి తమిళనాడు రాజకీయాలలో గతంలో సంభవించిన పరిణామాలను గమనిస్తే.. పవన్ ఒంటరి పోరు నిర్ణయం రాష్ట్ర రాజకీయాలను పెద్దగా ప్రభావితం చేసే పరిస్థితి ఉండదని అంటున్నారు.తమిళనాడులో ప్రధానంగా డీఎంకే.. అన్నాడీఎంకేల మధ్యే అధికారం మారుతుంటుంది. ఆ పరిస్థితుల్లో సినీ రంగంలో విశేషంగా ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న విజయకాంత్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆయన ప్రవేశంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతాయని అప్పట్లో రాజకీయ పండితులు పలు విశ్లేషణలు చేశారు. కానీ అవేమీ కరెక్ట్ కాదని ఆ తరువాత ఫలితాలు రుజువు చేశాయి. తమిళనాట రాజకీయ ముఖచిత్రం ఏమీ మారిపోలేదు. అలాగే ఆ తరువాతి కాలంలో ప్రసిద్ధ నటుడు కమల్ హాసన్ రాజకీయం కూడా తమిళనాట రాజకీయ సంచలనాలేమీ సృష్టించలేదు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఒంటరి పోరు నిర్ణయంతో కూడా పెద్దగా అద్భుతాలేవీ జరిగే అవకాశాలు లేవు. 2019 ఎన్నికలలో జనసేన ఒంటరి పోరు వల్ల అప్పటి విపక్ష పార్టీ వైసీపీ లబ్ది పొందింది. 2019లో పవన్ ఒంటరి పోరు ఎలా అయితే అప్పటి అధికార పక్షానికి నష్టం చేకూర్చిందో... 2024లో ఒక వేళ జనసేన ఒంటరిగానే బరిలోకి దిగితే..త్రిముఖ పోరులో అధికార వైసీపీ నష్టపోక తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే జనసేనాని కార్యక్రమాలకు జనాదరణ పెరుగుతున్న కొద్దీ అధికార వైసీపీలో కలవరం పెరిగిపోతోందంటున్నారు.ఆ కారణంగానే అడుగడుగునా జనసేనాని పర్యటనలను, కార్యక్రమాలను జగన్ సర్కార్ అడ్డుకుంటోందనీ, వాటిని నిలువరించడానికి నిషేధాజ్ఞలు విధిస్తోందనీ చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో జనసేన ఒక్క స్థానం మాత్రమే గెలుచుకున్న సంగతిని ఈ సందర్భంగా పరిశీలకులు ప్రస్తావిస్తున్నారు. ఈనేపథ్యంలో పవన్ ఒంటరి పోరు పై ఒకటికి రెండు సార్లు ఆలోచించుకుని ముందడుగు వేయడం మంచిదన్న అభిప్రాయం రాజకీయ వర్గాలలో వ్యక్తమౌతోంది.

# దేశంలోనే నాణ్యతతో కూడిన పాలను అందించే రాష్ట్రంగా మనకు పేరుంది

## జిల్లా కలెక్టర్

తిరుపతి, జిల్లాలో జగనన్న పాలవెల్లువ పథకానికి నేటి నుండి శ్రీకారం చుట్టామని మొదటి దశలో వంద గ్రామాలలో పాల సేకరణ లక్ష్యంగా నిర్దేశించుకుని నేడు మొదటి రోజు 79 గ్రామాలలో ప్రారంభించామని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టర్ చాంబర్ లో జే.సి., డి.సి.ఓ. అధికారులతో పాలసేకరణపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణవనం, పుత్తూరు, వడమాలపేట మండలాలలో నేడు పాల సేకరణను 401 మహిళా రైతుల బాగస్వామ్యంతో 2435 లీటర్ల పాల సేకరణతో విజయవంతంగా ప్రారంభమయిందని అన్నారు. మహిళా పాడి రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ఎ.పి. పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య, అమూల్ సంస్థల మధ్య ఒప్పదం కుదుర్చుకుని గ్రామీణ మహిళా పాల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుతో పాలకు పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించనున్నామని వివరించారు. ఉమ్మడి జిల్లాలో 2020 జూలై 21 న ప్రారంభించి పశ్చిమ ప్రాంతాలలో అమలు చేసి అంతర్జాతీయ స్థాయి సహకార డైరీ గా పేరొందిన అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. జగనన్న పాలవెల్లువకు అత్యంత ఆదరణ కలగడం గుర్తించి తిరుపతి జిల్లాలో నేటి నుండి పాల సేకరణ ప్రారంభించామని పాల సేకరణ కేంద్రాలలో పూర్తి స్థాయిలో పరికరాల ఏర్పాటు జరిగిందని అన్నారు. అమూల్ సంస్థ పూర్తిగా రైతులకు సంబందించిన కో-ఆపరేటివ్ సొసైటీ అని పాల సేకరణతో వచ్చే మొత్తాన్ని రైతులకు 85 శాతం చెల్లించి, నిర్వహణకు 15 శాతం ఉపయోగిస్తారని, 75 సంవత్సరాల చరిత్రగల సంస్థ అని అన్నారు. జగనన్న పాలవెల్లువ నిర్వహణకు మహిళా పాడి రైతులే 8 నుండి 11 మంది సభ్యులతో సొసైటీ ఏర్పాటు చేసుకుని సేకరణ ప్రారంభిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోటీ పరిస్థితులలో అధ్యయనం చేసిన మేరకు ఒక లీటర్ కు రూ.4 నుండి రూ.15 వరకు అధిక ఆదాయం పాల నాణ్యతను బట్టి అందుతుందని అన్నారు. దేశంలోనే నాణ్యతతో కూడిన పాలను అందించే రాష్ట్రంగా మనకు పేరున్నదని అన్నారు. రైతు భరోసా కేంద్రాలలో పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలను 70 శాతం సబ్సిడీతో అందించే ఏర్పాట్లు చేశాం. జిల్లాలో 219 బి.ఎం.సి.యు. లు , 636 ఎ.ఎం.సి.యు. లు త్వరలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. మహిళా పాడి రైతులకు పెద్ద ఎత్తున బ్యాంకుల ద్వారా పాడి పశువులకు రుణాలు అందించే కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న పట్టించుకోని అధికారులు



ఆత్మకూరు... .నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో అనధికారికంగా విచ్చలవిడిగా లేఔట్లు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న అవేవీ పట్టనట్లు అధికారులు వ్యవహరించడం పై అధికార పార్టీ కౌన్సిలర్లు సోమవారం స్థానిక తాసిల్దారు కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అక్రమ లేవుట్ లను మున్సిల్ వైస్ చైర్మన్ సర్ధార్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికార పార్టీ కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో విచ్చలవిడిగా లేవట్ల వ్యాపారం జోరందుకుందని లేవుట్ యాజమాన్యం మాఫియాగా తయారయ్యి అనధికారికంగా లేఔట్ల వ్యాపారం కొనసాగిస్తున్నారని, ఆత్మకూరు పట్టణంలో 33 లే అవుట్ లకు మున్సిపల్, రెవెన్యూ చట్టాలకు లోబడి ఎలాంటి పర్మిషన్లు లేకున్నా రిజిస్ట్రేషన్ల ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం కొనసాగిస్తున్నారని, అక్రమార్క లేవట్ల పై చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు చూసి చూడకుండా వ్యవహరించడంతో స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తో పాటు పార్టీకి చెడ్డ పేరు రావడానికి తను జీర్ణించుకోలేకపోతున్నానని, ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న అక్రమాల లేవట్ల వ్యాపారంపై స్థానిక కౌ న్సిలర్ లను ప్రజలు విమర్శించే స్థాయికి వచ్చారని మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ లేవట్లకు రిజిస్ట్రేషన్ జరగకుండా చూడాలని ఈ సమస్యను మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికీ తీసుకవేళ్లనున్నట్లు తెలిపారు. అక్రమ లేవట్ల ఆగడాలను అరికట్టడానికి జైలుకు పోవడానికి సిద్ధమైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్, 18వ వార్డు కౌన్సిలర్ వేణు, స్థానిక 9వ వార్డు,13వ వార్డు,16 వార్డు కౌన్సిలర్ల ప్రతినిధిగా చెన్నెపరెడ్డి, టి.వి. రావు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం

తుని కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట ఇండియన్ ఫుడ్స్ ఆయిల్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిట్లు నిర్ధారించారు. భారీగా ఎగసిపడుతున్న మంటలను అగ్ని మాపక సిబ్బంది అదుపు చేసారు. సుమారు రూ 15 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఒకదశలో మంటలు అదుపుకాకపోవడంతో భారీగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని భయాందోళనలు వ్యక్తం చేశారు. చివరికి మంటలు అదుపులోకి రావడంతో ఊపిరిపీల్చుకున్నారు.

# వంజంగికి పోటెత్తిన యాత్రికులు

అల్లూరి అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యాటక ప్రాంతమైన వంజంగికి సందర్శకులు పోటెత్తారు.తెల్లవా రుజాము నుంచి మేఘాల కొండపైకి చేరుకున్న పర్యాట కులు.ప్రకృతి అం దాలను చూస్తూ మైమరచిపోయారు. ఉషోదయపు కిరణాలను ఆస్వాదించా రు.అటు వంజంగి ఘాట్ రోడ్ పర్యాటకుల వాహనాలతో కిక్కిరిసిపో యింది. మన్యంలోని పాడేరు,వంజంగి హిల్స్ లో అబ్బురపరిచే రమణీయ దృశ్యాలు చూపరు లను ఆకట్టు కుంటున్నాయి.దానితో భారీ స్థాయిలో పర్యాట కులు పాడేరు ఏజెన్సీకి పోటెత్తుతున్నారు.ప్రతిరోజూ సూర్యోదయం కాగానే కళ్ళ ముందు సాక్షాత్కరించే మంచు దుప్పటి,చేతికి అందేంత దూరంలో తేలియాడే మబ్బులు, చుట్టు పక్కల ప్రకృతి అందాలు పర్యాటకులను కట్టి పడే స్తున్నాయి. ఈ ఏడాది చలి మరింత ఎక్కువగా ఉండడంతో గతంలో కంటే మన్యం మరిన్ని కొత్త అందాల్ని సంతరించు కుంది.వాటిని ఆస్వాదించడానికి, పాడే రు దగ్గర ఉన్న వంజంగి కొండల పైనుం చి సూర్యోద యాన్ని కళ్లారా చూడడా నికి పర్యాటకులు భారీగా వస్తున్నారు. ఎత్తైన కొండల మధ్యలో నిలబడి తమను తాకుతూ వెళ్లే మబ్బులను చూడడం ఒక తీయని అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.

# శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

కర్నూలుప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భక్తులు పోటెత్తారు. కార్తీక చివరి సోమవారం కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. తెల్లవారు జామున నుంచే పాతాళ గంగలో స్థానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల దర్శనార్థం బారులు తీరారు. స్వామి వారి ఉచిత దర్శనానికి 4 గంటల సమయం పడింది. ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక మాసం భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని స్వామి వారి స్పర్శ దర్శనాలు రద్దు చేసారు. గర్భాలయం 5 వేల రూపాయల అభిషేకాలు రద్దు చేసారు. 1500 రూపాయల సామూహిక అభిషేకం చేసుకున్న వారికి కూడా అలంకార దర్శనం మాత్రమే అనుమతించారు. అమ్మవారి ఆలయంలో నిర్వహించే కుంకుమార్చనలు, ఆశీర్వచన మండపంలో మాత్రమే నిర్వహించారు.

# ద్రాక్షారామంలో భక్తుల సందడి

రామచంద్రపురం కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా ద్రాక్షారామ శ్రీ మాణి క్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంకు భక్తులు పోటెత్తారు. పంచాక్షరీ నామంతో భీమేశ్వర స్వామి వారి ఆలయం మారుమ్రోగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తెల్లవారుజామున నుంచి వేలాదిగా తరలి వచ్చి శ్రీ స్వామి వారిని, శ్రీ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వర్షాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని ఏర్పాట్లు చేసారు

# మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్ర కు బ్రేక్

అనంతపురం రైతు కోసం- తెలుగు దేశం పేరుతో సోమవారం జరగాల్సిన పాదయాత్రను పోలీసు అధికారులు విజ్ఞప్తి మేరకు మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్ర రేపటికి వాయిదా పడింది. పాదయాత్రకు మొదటి నుంచి అడ్డంకులు సృష్టిస్తున్నారని సునీత పేర్కొన్నారు.. సోమవారం రాప్తాడు మండలం గాండ్లపర్తి నుంచి అయ్యవారిపల్లి, రాప్తాడు వరకు 15 కి.మీ. మేర పాదయాత్ర చేయాలని రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. స్పందన కార్యక్రమం ఉండటంతో పోలీసులు చేసిన విజ్ఞప్తి మేరకు వాయిదా వేశామని పేర్కొన్నారు. మంగళవారం యథాతథంగా యాత్ర కొనసాగిస్తామన్నారు.

# కొడాలికి నందమూరే అస్త్రమా...?



విజయవాడ, నవంబర్ 21, కృష్ణా జిల్లా గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్న మాజీ మంత్రి కొడాలి నానికి వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా సరే చెక్ తెలుగుదేశం అధినేత చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారు. నోటికి హద్దు, అదుపూ లేకుండా బూతుల పురాణంతో తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని విరుచుకు పడే కొడాలి నాని మళ్లీ అసెంబ్లీ ముఖంగా చూడకుండా చేయాలన్న లక్ష్యంగా చంద్రబాబు వ్యూహాలకు పదును పెడుతున్నారు.కొడాలి నానికి చెక్ పట్టేందుకు ఆయన ఈ సారి 'నందమూరి అస్త్రాన్ని' సంధించనున్నారని తెలుగుదేశం వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇంత కాలం కొడాలి నాని విజయాలకు వెనుక నందమూరి హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల పాత్ర భారీగా ఉంటూ వస్తోందనేది కాదనలేని సత్యం. కొడాలి నానికి ఓట్లు వేయడంలో గానీ, వేలాది మంది చేత ఓట్లు వేయించడంలో గానీ హరికృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ గట్టిగా కృషి చేశారని చెబుతారు. కొడాలి నానికి కలిసివస్తున్న ఈ పాయింట్ నే బ్రేక్ చేయాలని టీడీపీ అధినేత వ్యూహాలు రచిస్తున్నారని అంటున్నారు. నందమూరి హరికృష్ణ కుమార్తె, జూనియర్ ఎన్టీఆర్ సోదరి నందమూరి సుహాసినిని వచ్చే ఎన్నికలలో గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో దింపితే కొడాలి నాని హవాకు ఫుల్ స్టాప్ పడటం ఖాయమని ఆయన భావిస్తున్నారంటున్నారు. కొడాలి నాని చాలా కాలం పాటు చంద్రబాబు వద్దే ఉన్నారు. తర్వాత వైసీపీలో చేరిన తర్వాత అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, సీఎంగా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించిన చంద్రబాబుపై కొడాలి నాని ఇష్టారీతిగా నోరు పారేసుకుంటున్నారు. అలాంటి కొడాలి నానిని వచ్చే ఎన్నికల్లో గుడివాడలో గెలవనివ్వకూడదని చంద్రబాబు కంకణం కట్టుకున్నారని తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. పలుమార్లు గుడివాడ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన నానిని ఓడించాలంటే ఈసారి బలమైన అభ్యర్థిని బరిలో దింపాలని చంద్రబాబు ఒక నిర్ణయానికి అయితే వచ్చేశారు.ఆ క్రమంలో తొలుత హిందూపురం ఎమ్మెల్యే, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు కుమారుడు, తనకు స్వయానా బావమరిది, వియ్యంకుడైన నందమూరి బాలకృష్ణను పోటీలో పెడితే ఎలా ఉంటుందని యోచించినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన మాజీ మంత్రి దేవినేని ఉమతో కొడాలికి చెక్ పెట్టాలని కూడా యోచించినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అంతకు ముందు గత ఎన్నికల్లో కొడాలి నానిపై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూసిన రావి వెంకటేశ్వరరావునే బరిలో దింపాలని చంద్రబాబు యోచించారని, అయితే.. కొడాలి నానిని ఢీకొట్టాలంటే.. వెంకటేశ్వరరావు బలం, బలగం సరితూగకపోవచ్చన్న అనుమానం వ్యక్తం కావడంతో మరో బలమైన అభ్యర్థి కోసం చూస్తున్నారనీ, ఈ నేపథ్యంలోనే పలు ఆప్షన్స్ ను యోచిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మథనంలో, ఆ యోచనలో నుంచే నందమూరి సుహాసిన పేరు బయటకు వచ్చిందంటున్నారు. కొడాలి నానిపై నందమూరి సుహాసినిని బరిలో దింపాలనే నిర్ణయానికి చంద్రబాబు దాదాపు వచ్చేశారనీ, దీని వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పుట్టిన ఊరు నిమ్మకూరు గుడివాడ నియోజవర్గంలోనే ఉంటుంది. ఆ ప్రాంతంలో ఎన్టీఆర్ అంటే ప్రాణాలు ఇచ్చే కేడర్ కు కొదవలేదు. పైగా ఆయన కుమారుడు నందమూరి హరికృష్ణకు కూడా గుడివాడ నియోజకవర్గంలో మంచి పట్టు ఉండేది. హరికృష్ణ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ఇప్పుడు హరికృష్ణ కుమార్తె సుహాసిని బరిలో దిగితే.. అటు హరికృష్ణ మీద ఉన్న సానుభూతి, ఇటు ఎన్టీఆర్ అభిమానుల మద్దతు ఆమెకు పుష్కలంగా ఉంటాయన్నది చంద్రబాబు వ్యూహంగా చెబుతున్నారు. ఇప్పటి వరకు కొడాలి గెలుపుల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎన్టీఆర్, హరికృష్ణ అభిమానుల ఓట్లు కొడాలి నానికి కాకుండా సుహాసినికి పడే ఛాన్స్ ఉందని కూడా అంచనా వేస్తున్నారు. తమ అభిమాన నేతలు హరికృష్ణ కుమార్తె, ఎన్టీఆర్ మనవరాలు అయిన సుహాసినికే వారంతా మద్దతుగా నిలిచే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇంకో పక్కన కొడాలి నాని వెనుక జూనియర్ ఎన్టీఆర్ ఉంటారని చెబుతారు. ఇప్పుడు స్వయంగా ఆయన సోదరి సుహాసినే పోటీకి దిగితే.. జూనియర్ కచ్చితంగా ఆమె పక్కనే నిలబడతారనే అంచనా ఉంది. నందమూరి మరో హీరో కళ్యాణ్ రామ్ స్వయంగా సుహాసినికి తోడ బుట్టిన సోదరుడు. దాంతో కళ్యాణ్ రామ్ మద్దతు కూడా కచ్చితంగా సోదరి సుహాసినికే ఉంటుందని అంటున్నారు. ఇంతకాలంగా కొడాలికి దక్కుతున్న నందమూరి అభిమాన ఓట్లకు గండికొట్టి, ఆయనను ఓటమిపాలు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు నందమూరి సుహాసినిని గుడివాడ నుంచి బరిలోకి దింపాలని భావిస్తున్నట్లు తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి.కొడాలి నాని గుడివాడలో ఓడించి ఇంట్లో కూర్చోబెట్టాలంటే 'నందమూరి అస్త్రాన్ని' సంధించడమే ఉత్తమం అని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు.

# పందుల నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్

## ప్లాస్టిక్ కవర్ల నిషేధం కఠినంగా చర్యలు అమలు చెయ్యాలి

## నెల్లూరు జిల్లా కమిషనర్ కమిషనర్ హరిత


నెల్లూరు నగరంలో సమస్యాత్మకంగా మారిన పందుల బెడదను నివారించడానికి ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని, జనావాసాల మధ్య వాటి సంచారాన్ని పూర్తిగా అరికట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ముందుగా డయల్ యువర్ కమిషనర్ ద్వారా 12 ఫిర్యాదులను అందుకున్నారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. డస్ట్ బిన్ ల నిర్మూలనతో అన్ని డివిజనుల్లో పశువులు, కుక్కలు, పందులకు ఆవాసం ఏర్పడకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన పశువులు, పందుల ఏరివేతను స్పెషల్ డ్రైవ్ ల ద్వారా ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పారిశుధ్య నిర్వహణను పటిష్టంగా నిర్వహిస్తామని కమిషనర్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తి, అమ్మకం, వాడకం తదితర అంశాలపై దృష్టి సారించి, నిబంధనలను కఠినంగా అమలుచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పాదక సంబంధిత వాణిజ్య కేంద్రాలపై దాడులు నిర్వహించి జరిమానాలు విధించాలని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన గడువు దాటినప్పటికీ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాల్లో స్పందన ఫిర్యాదులు ఇంకా పెండింగులో ఉన్నాయని, సూచించిన గడువులోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. స్పందనలో అన్ని విభాగాల అధికారులు ఒకే వేదికలో అందుబాటులో ఉంటారు కావున సమస్యల పరిష్కారం సులభతరం అవుతోందని, అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యల పరిష్కారం పొందాలని కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, ఎమ్.హెచ్.ఓ డాక్టర్ వెంకట రమణ, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# టీవీ మెకానికులను కార్మికులుగా గుర్తించాలి.

## -అధికారులకు విన్నవించుకున్న అసోసియేషన్ ప్రతినిధులు.

నెల్లూరు .నెల్లూరు టీవీ మెకానిక్లను లేబర్ యాక్ట్ చట్టం ప్రకారం కార్మికులుగా గుర్తించాలని నెల్లూరు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద టీవీ మెకానిక్లను ఇప్పటివరకు అసంఘటిత కార్మికులుగా పరిగణలోకి తీసుకోవడం జరిగిందని ప్రభుత్వం లేబర్ ఆక్ట్ ప్రకారం కార్మికులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. కార్మికులుగా గుర్తినతో పాటు లేబర్ కార్డు మరియు ఇన్సూరెన్స్ పథకం వర్తించేలా ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. అదేవిధంగా టీవీ మెకానిజం జీవనం సాగిస్తున్న క్రమంలో ఆరోగ్యరీత్యా వయసు పైబడిన కుటుంబాల పోషణకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆటో వాళ్లకు టైలర్లకు ఇతర చేతి వృత్తుల వారికి అందిస్తున్న పదివేల ఆర్థిక సహాయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా టీవీ మెకానికులను జగనన్న తోడు పథకంలో చేర్చి టీవీ మెకానిక్ వృత్తుల వారికి జగనన్న తోడు పథకంలో 10 వేల ఆర్థిక సహకారం అందించాలని వేడుకున్నారు. టీవీ మెకానికులకు వృత్తి నైపుణ్యం రీత్యా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ ఇప్పించడంతోపాటు కల్పించాలని కోరారు. టీవీ మెకానిక్ లకు సరైన పనిముట్ల లేక నైపుణ్యత కొరవడిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న చేదోడు పథకం కింద పనిముట్లు ఇవ్వాలని కోరారు. నెల్లూరు నగర గ్రామీణ ప్రాంతాలలో టీవీ మెకానికులుగా జీవనం సాగిస్తున్న వారిలో 90 శాతం మంది బాడుగ ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని నెల వచ్చేసరికి బాడుగ కట్టలేని పరిస్థితిలో కొన్ని కుటుంబాలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి టీవీ మెకానిక్ లకు సొంత ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులురియాజ్ భాష, ఉపాధ్యక్షులు శ్రీహరి, కార్యదర్శి మునిస్వామి, సంయుక్త కార్యదర్శి సుధాకర్ లతోపాటు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలులో నకిలీ పట్టాల గోల



**బలహీనుడు పై చెలరేగుతున్న నకిలీ పట్టాల గ్యాంగ్**
**నకిలీ పట్టాలతో కోట్లు వెనకేసుకున్న గ్యాంగ్**
**గ్యాంగ్ లో రాజకీయ పెద్దలే ఎక్కువ పేదలను భయపేడుతున్న**
**మైనంలబోదిబో మంటున్న అసలు లబ్ధిదారులు**
**నకిలీ పట్టాల గ్యాంగ్ పై ఉక్కుపాదం పెట్టిన బద్వేలు ఆర్ డి ఓ ఆకుల వెంకటరమణ**



బద్వేలు , బద్వేలులో నకిలీ ఇంటి పట్టాల గ్యాంగ్ లు రెచ్చి పోయాయి ఈ నకిలీ పత్రాల కారణంగా ఎంతోమంది ఆర్థికంగా నష్ట పోయారు గత నాలుగు సంవత్సరాలుగా ఈ నకిలీ పత్రాల గ్యాంగులు అడ్డు అదుపు లేకుండా పోయాయి పోలీస్ రెవెన్యూ అప్పుడప్పుడు చర్యలు తీసుకున్నప్పటికీ అవి కేవలం నామ మాత్రమే గతములో బద్వేల్ అర్బన్ పరిధిలో నెలకు 10 నుంచి 15 వరకు భూములకు స్థలాలకు సంబంధించిన వివాదాలు పోలీస్ స్టేషన్ కు వస్తూ ఉండేవి వాటిని మండల లీగల్ సర్వీస్ కేంద్రానికి పంపేవారు నకిలీ పట్టాలకు సంబంధించి పోలీసులు అప్పట్లో కొంతమందిని పోలీసులు అరెస్ట్ చేశారు ఆ తర్వాత మామూలైంది బద్వేల్ ఆర్డీవోగా ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తర్వాత ప్రభుత్వ భూముల కబ్జాలు నకిలీ ఇంటి పట్టాల పై పూర్తిగా దృష్టి పెట్టారు బద్వేలు పట్టణం బద్వేలు గోపవరం మండలాల జంట కలయిక గోపవరం మండలం మడకలవారి పల్లె రెవెన్యూ బద్వేల్ పట్టణంలో ఎక్కువగా ఉంది ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు ఈ రెవెన్యూ పరిధిలో ఓకే వస్తాయి దీంతో కబ్జా గ్యాంగులు నకిలీ పట్టాల తయారీదారులు గత కొన్ని సంవత్సరాలుగా రెచ్చిపోయారు ఈ నకిలీ పత్రాల గ్యాంగులు పలుకుబడి ఉన్న రాజకీయ పెద్దలు కూడా ఉండడం గమనార్హం బలహీనుడు అయితే వారి మీద పెత్తనం చెలాయించి వారికున్న స్థలాన్ని కాజేయడం దౌర్జన్యం చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది మాకు పట్టా ఉందని బలహీనుడు చెబితే నీ కంటే ముందు మాకు పట్టా ఇచ్చారని నకిలీ పత్రాన్ని చూపించి భయాందోళనకు గురి చేస్తున్నారు ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగాయి ఇప్పుడు కూడా జరుగుతున్నాయి కొందరు బరి తెగిస్తే వారిని సెటిల్ మెంట్ కు పిలిచి అంత ఎంతో నగదు ఇచ్చి సర్దుబాటు చేస్తున్నారు ఈ సర్దుబాట్లు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి లక్షలు కోట్లు విలువచేసే ఎంతో విలువైన స్థలాలు ఇప్పటికే పెద్దలు కాజేశారు ఇక్కడ ఒక ఇంటి స్థలం పై 4 లేదా 5 నకిలీ పత్రాలు పుట్టుకొస్తున్నాయి ఏది నకిలీ నో ఏది అసలు పత్రము అని తెలియక రెవెన్యూ పోలీసులు తలలు పట్టుకుంటున్నారు నకిలీ ఇంటి పత్రాల తయారీలో ప్రభుత్వ భూముల కబ్జాలో కొందరు రెవెన్యూ సిబ్బంది పాత్ర అధికంగా ఉంది రెవెన్యూ రికార్డుల తారుమారు లోనూ వారి పాత్ర ఎక్కువ అని చెప్పాలి బద్వేలు గోపవరం మండలాల పరిధిలో ఎంతోమందికి గతంలో రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారు ఇచ్చినవి పట్టణ శివారు ప్రాంతాలలో ఉండడంతో చాలామంది ఇల్లు నిర్మించుకో లేదు ఇది అక్క ఆక్రమణలకు బాగా కలిసి వచ్చింది అలాగే నకిలీ ఇంటి పట్టాలు తయారు చేసే వారికి కూడా వరంగా మారింది బద్వేలు పట్టణంలో నివాసం ఉండేందుకు నియోజక వర్గంలోని అట్లూరు గోపవరం మండలాలకు చెందిన వారే కాక బ్రహ్మంగారిమఠం మండలం నెల్లూరు జిల్లా సరిహద్దు గ్రామాల ప్రజలు ఉదయగిరి తదితర ప్రాంతాలకు చెందినవారు బద్వేలు కు రావడం జరిగింది అలాగే సోమశిల తెలుగు గంగ ముంపు ప్రాంతాలకు చెందిన వారు కూడా బద్వేలు కు వచ్చారు దీంతో పట్టణం బాగా విస్తరించింది పట్టణంలోని మైదుకూరు నెల్లూరు సిద్ధవటం రహదారి ప్రాంతాల్లో బాగా విస్తరించడం జరిగింది చెన్నంపల్లె గుంతపల్లే మడల వారి పల్లె రెవెన్యూ పొలాలకు ఎక్కడలేని డిమాండ్ ఉంది దీంతో ఆ ప్రాంతంలోని వాగులు వంకలు పోరంబోకు భూములు ప్రభుత్వ భూములు ఆక్రమించారు ప్రాంతాన్ని బట్టి సెంటు 5 నుంచి 10 లక్షల రూపాయల వరకు పలుకుతుంది దీంతో విలువైన స్థలాలు పెద్దల చేతుల్లోకి వెళ్ళిపోయాయి ఇంకా నకిలీ పత్రాలతో ఎంతో విలువైన స్థలాలు కాజేసేందుకు కొందరు పెద్దలు ఇప్పటికీ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు

# బన్నూరు వంశస్తుల వనభోజన కార్యక్రమం..




నందికొట్కూర్. పగిడ్యాల(నవంబర్:22) పగిడ్యాల మండల కేంద్రంలోని సర్వేశ్వర ఆలయంలో గత 22 సంవత్సరాల నుండి బన్నూరు వంశస్థులు కార్తీక మాసం చివరి సోమవారం రోజు వేలాదిమందికి వన భోజనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి సందర్భంగా వివరించారు. సోమవారం నాడు మద్యాహ్నం 12:30 గంటలకు పగిడ్యాల గ్రామంలో బన్నూరు వంశస్థుల ఆధ్వర్యంలో కార్తీక సోమవారం చివరి రోజున సర్వేశ్వర ఆలయం నందు ఏర్పాటుచేసిన పుజా కార్యాక్రమానికి మరియు అన్నదాన కార్యక్రమనకి శాప్‌చైర్మన్ బైరెడ్డిసిద్దార్థరెడ్డి బన్నూరు వంశస్తుల వనభోజన కార్యక్రమనికీ ముఖ్య అతిధులుగా హాజరై సర్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. బన్నూరు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా తాత ముత్తాతల కాలం నుండి కూడా కార్తీకమాస వనభోజనాలు ప్రతి ఆఖరి సోమవారం జరపడం జరుగుతుందని, పగిడ్యాల. బిరవోలు. సంకిరేణిపల్లె గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి భోజనం చేసి వెళ్లడం జరుగుతుంది. భగవంతుని దయవల్ల మెము ఈరోజు భోజన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా భావిస్తున్నామని మా పిల్లలు కూడా ఇలాగే కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా భగవంతుని ప్రార్థించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని బన్నూరు రామచంద్ర రెడ్డి,బన్నూరు, రాజశేఖరరెడ్డి, బన్నూరు శ్రీధర్ రెడ్డి, బన్నూరు దేవోతం రెడ్డి, బన్నూరు వేమా రెడ్డి, బన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, బన్నూరు జైరాం రెడ్డి, బన్నూరు రాజా ఎస్ రెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పుల్యాల నాగిరెడ్డి. బూషిరెడ్డి పల్లె సత్యం రెడ్డి. పుల్యాల రామచంద్రారెడ్డి. పల్లె అరుణమ్మ. పుల్యాల దివ్య. రాయపు శ్రీనివాసరెడ్డి. సూది రెడ్డి రమేష్ రెడ్డి.చల్లాశేషు. శ్రీనంది విద్యాసంస్థల అధినేత శ్రీకాంత్ రెడ్డి. కోటి వెంకటేశ్వర్లు. పుల్యాల రాజశేఖర్ రెడ్డి. తర్తూరు మద్దిలేటి రెడ్డి. మధు యాదవ్. తొండ మద్దిలేటి.గౌండ మద్దిలేటి స్వామి. ముచ్చుమర్రి మద్దిలేటి. మండ్ల పులేంద్ర నాయుడు. ఇతరులు పాల్గొని బన్నూరు వంశస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని బన్నూరు రాజశేఖర్ రెడ్డి సందర్భంగా తెలియజేశారు.

## విశేషాలంకరణలో రామలింగేశ్వరుడు. కార్తీక నాలుగవ సోమవారం సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు.

**భక్తులకు అన్నదాన కార్యక్రమం.**

మంత్రాలయం కార్తిక సోమవారం నాలుగవ సోమవారం పురస్కరించుకొని పాత ఊరిలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయంలో అర్చకులు రామలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం రుద్రాభిషేకం గావించి మంగళ హారతులు సమర్పించారు విభూతితో విశేషంగా అలంకరించి ఆకు పూజ గావించారు. వివిధ రకాల పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాషియర్ శ్రీమతి ఉరుకుందమ్మ శ్రీ వెంకటేశులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిలను దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.



# కూతురు నిశ్చితార్థంలో అమీర్ తాత అసలు రంగు ఇదీ



ఇంకా నూనూగు మీసాలు.. పొట్టి జుట్టుతో ఇస్మార్ట్ గా కనిపించే అమీర్ ఖాన్ వయసు ఎంతో కనిపెట్టగలరా?.. తకీమని దీనికి సమాధానం చెప్పగలిగేది చాలా కొద్దిమంది సన్నిహితులు మాత్రమే. నిజానికి ఖాన్ ల త్రయంలో మిస్టర్ పర్ఫెక్ట్ గా గుర్తింపు ఉన్న అమీర్ ఖాన్ వయసు ఎంత? అన్నది అభిమానులకు ఇప్పటికీ తెలీదు.మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ఇప్పటికీ టీనేజీ నాయికల సరసన నటించేస్తూ.. దంగల్ సహనటి అయిన పాతిక ప్రాయం ఫాతిమా సనాషేక్ తో సహజీవనం చేస్తూ నిరంతరం వార్తల్లో నిలుస్తున్నాడు. అతడు ఇంకా పూలరంగడిలా బాలీవుడ్ లో హల్ చల్ చేస్తున్న వ్యవహారం చూస్తే అసలు ఆయనకు వయసు అయిపోయిందని ఎవరూ అనుకోలేరు. కానీ అమీర్ ఖాన్ ఏజ్ 57.. అంటే షష్ఠిపూర్తికి మూడేళ్లు పెండింగ్.షష్ఠిపూర్తి హీరోకి టీనేజీ దాటిన కూతురు ఉందన్నది అందరికీ తెలిసిందే. అమీర్ ఖాన్ కూతురు ఇరా ఖాన్ గత కొన్నేళ్లుగా జిమ్ కోచ్ నుపుర్ శిఖరేతో ప్రేమాయణం సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జంట సహజీవనం గురించి ఇటీవల మీడియాలో చాలా చర్చ సాగింది. తండ్రి అమీర్ ఖాన్ బిజీ షెడ్యూళ్లతో కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చిన క్రమంలో ఇరాఖాన్ తన జీవితంలో ఎక్కువ భాగం స్కూల్ కాలేజ్ హాస్టళ్లలోనే గడిపింది. అదే క్రమంలో తాను బరువు తగ్గే వ్యాయామాల కోసం తన తండ్రి ఫిట్ నెస్ శిక్షకుడు.. యువకుడు అయిన నూపుర్ శిఖారేని ఎంపిక చేసుకుంది. ఆ తర్వాత అతడితో సాన్నిహిత్యం ప్రేమకు దారి తీసింది.ఈ జంట తమ ప్రేమను ఏనాడూ దాచలేదు. బహిరంగంగా ఒకరిపై ఒకరు తమ మనసును ప్రకటించారు. కలిసి జంటగా దిగిన ఫోటోలను అంతర్జాలంలో షేర్ చేసారు. ఎట్టకేలకు ఈ జంట పెళ్లితో ఓ ఇంటి వాళ్లు కాబోతున్నారన్న శుభవార్త అందింది. అమీర్ ఖాన్ కూతురు ఇరా ఖాన్ నిశ్చితార్థం ముంబైలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు బాలీవుడ్ ప్రముఖులు హాజరయ్యారు. నూపుర్ శిఖరేతో ఇరా ఖాన్ నిశ్చితార్థ వేడుకలో అమీర్ ఖాన్ సరికొత్త లుక్ తో ఆశ్చర్యపరిచారు. నిజానికి నియాన్ కాంతుల వెలుగు జిలుగుల నడుమ ఇంతకాలంగా మేకప్ కాస్మోటిక్స్ ప్యాకేజీలతో కవరప్ చేసిన ఏజ్ గుట్టు కాస్తా ఇప్పుడు బయటపడింది. అమీర్ ఖాన్ ఒరిజినల్ ఏజ్ ఏంటో ఈ నిశ్చితార్థంలో తెలిసొచ్చింది. పండిన తల వెంట్రుకలు మీసకట్టు గడ్డంతో అతడు సిసలైన తాతయ్యలా కనిపిస్తున్నాడు. ఈ సినిమా వాళ్లు ఇంత పెద్ద మోసం చేస్తున్నారా? అంటూ అతడి రూపం చూశాక.. చాలా మంది నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు.ఇరా–నూపుర్ జంట నిశ్చితార్థ వేదిక ఫుల్ హౌస్ గా కనిపించిందని ముంబై మీడియా ఇప్పటికే కథనాల్లో వెల్లడించింది. కాబోయే భర్త నుపుర్ శిఖరేతో చేయి చేయి కలిపి నడుచుకుంటూ వెళుతున్న ఇరా ఖాన్ రెడ్ హార్ట్ గౌను లో దేవతలా మెరిసిపోయిందని ప్రశంసలు కురుస్తున్నాయి.ఈ వేడుకకు హాజరైన అమీర్ ఖాన్ మేనల్లుడు ఇమ్రాన్ ఖాన్ తన కజిన్ మన్సూర్ ఖాన్ తో కలిసి కనిపించారు. అమీర్ మాజీ భార్యలు రీనా దత్తా – కిరణ్ రావు కూడా జిమ్ కోచ్ నూపుర్ తల్లి జీనత్ హుస్సేన్ తో కలిసి కనిపించారు. ఈ వేదిక వద్ద అమీర్ ఖాన్ తన సిల్వర్ ఫాక్స్ లుక్ లో లేత గోధుమరంగు కుర్తా కాంబినేషన్ ధోతీతో ఓల్డేజీ సోగ్గాడిలా కనిపించాడు. అతను బంధువు మన్సూర్ ఖాన్ తో చేయి చేయి కలిపి డ్యాన్సులు చేస్తూ కెమెరాలకు సంతోషంగా పోజులిచ్చాడు.ఇరా ఖాన్ గురించి వివరంలోకి వెళితే.. ఆమె అమీర్ ఖాన్ మాజీ భార్య– సినీ నిర్మాత రీనా దత్తా కుమార్తె. తనకు జునైద్ ఖాన్ అనే సోదరుడు కూడా ఉన్నాడు. నూపుర్ తో రెండేళ్లుగా ఇరా డేటింగ్ చేస్తోంది. అతను ఆమెకు ఫిట్నెస్ ట్రైనర్. గత సెప్టెంబరులో నుపుర్ ఒక అథ్లెటిక్ ఈవెంట్ లో ఇరాకు ఉంగరంతో ప్రపోజ్ చేస్తూ మోకాలిపై కూచుని కనిపించిన ఫోటోని ఇన్ స్టాలో షేర్ చేసాడు. ఆశ్చర్యకరమైన తన ప్రతిపాదన కు సంబంధించిన ఒక క్లిప్ ను పంచుకుని తన ప్రేమను బహిరంగం చేసాడు. అనంతరం మీడియాలో విస్తృతంగా దీనిపై కథనాలొచ్చాయి.రెండేళ్లుగా ఈ ప్రేమజంట అత్యంత సన్నిహితంగా ఉన్నారు. అనుబంధాన్ని పంచుకున్నారు. రెగ్యులర్ గా రెస్టారెంట్లు విదేశీ వెకేషన్ల పేరుతో రకరకాల ప్రదేశాలను సందర్శించారు. ఈ జంట ఒకరి కుటుంబంతో ఇంకొకరు గడిపారు. ఇటీవల దీపావళిని నూపుర్ తల్లితో పాటు మరికొందరితో కలిసి జరుపుకుంది ఇరా.

# పుష్ప కోసం బన్నీ అక్కడకు... పుష్ప 2 మరింత ఆలస్యం

అల్లు అర్జున్ పుష్ప సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. రికార్డు బ్రేకింగ్ వసూళ్లను నమోదు చేసిన విషయం తెల్సిందే. అంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న పుష్ప కు సీక్వెల్ గా రూపొందబోతున్న పుష్ప 2 సినిమా ఎప్పుడెప్పుడు షూటింగ్ ప్రారంభం అవుతుందా అంటూ ఈ ఏడాది ఆరంభం నుండి కూడా అల్లు అర్జున్ యొక్క అభిమానులు మరియు ప్రేక్షకులు వెయిట్ చేస్తున్నారు.పుష్ప 2 సినిమా కోసం దర్శకుడు స్క్రిప్ట్ ను రెడీ చేసేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నాడు అంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సోషల్ మీడియాలో ఈ విషయమై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఎంత ఆలస్యం అయితే అంత మంచి ఔట్ పుట్ వస్తుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎట్టకేలకు పుష్ప 2 ప్రారంభం అయ్యింది అంటూ ఇటీవలే ఇండస్ట్రీ వర్గాల నుండి సమాచారం అందింది. వచ్చే ఏడాది చివరి వరకు సినిమాను కచ్చితంగా విడుదల చేయడం ఖాయం అని అనుకుంటున్న సమయంలో బన్నీ మళ్లీ మళ్లీ సినిమా షూటింగ్ కు అంతరాయం కలిగిస్తున్నాడు అంటూ కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి అంటూ ప్రచారం జరుగుతున్న సమయంలోనే బన్నీ ఫ్యామిలీ తో ఆఫ్రికా కు వెళ్లిన విషయం తెల్సిందే. అక్కడ నుండి తిరిగి వచ్చిన బన్నీ ఇకనైనా పుష్ప 2 షూటింగ్ లో జాయిన్ అవుతాడేమో అనుకుంటూ ఉండగా పుష్ప 1 కోసం రష్యా రాజధాని మాస్కో కు వెళ్లబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.అక్కడ ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఫెస్టివల్ జరగబోతుంది. అక్కడ పుష్ప 1 సినిమాను స్క్రీనింగ్ చేసే అవకాశం దక్కింది. అందుకే అక్కడకు నిర్మాతలతో పాటు హీరో బన్నీ కూడా వెళ్తున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. ఒక వేళ బన్నీ మాస్కో కు వెళ్తే పుష్ప 2 సినిమా షూటింగ్ మరింత ఆలస్యం అవుతుంది.ఈ పరిస్థితులు చూస్తూ ఉంటే పుష్ప 2 సినిమా 2023 సంవత్సరంలో రావడం అనుమానమే అన్నట్లుగా ఇప్పటికే కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బన్నీ టీమ్ పుష్ప 2 ను 2022 లో విడుదల చేస్తాం అన్నట్లుగా ఒక ప్రకటన ఇవ్వాలని.. సినిమా అప్డేట్ ఇవ్వాలంటూ ఇటీవల అభిమానులు గీతాఆర్ట్స్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగిన విషయం తెల్సిందే. అయినా కూడా బన్నీ. . సుకుమార్ నుండి స్పందన లేదు.




# టెస్టు క్రికెట్‌పై నాకు మంచి అవగాహన ఉంది

**టెస్టు ఫార్మాట్ ఆడటాన్ని నేను ఎంజాయ్ చేస్తాను**
**టెస్టు క్రికెట్ అరంగేట్రంపై సూర్యకుమార్ స్పందన**



కెరీర్ ఆరంభించిందే ఎర్రబంతి క్రికెట్ (టెస్టులు)తో. నా ముంబయి జట్టు కోసం ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడాను. టెస్టు క్రికెట్‌పై నాకు మంచి అవగాహన ఉంది. ఆ ఫార్మాట్ ఆడటాన్ని నేను ఎంజాయ్ చేస్తాను. త్వరలోనే టీమ్ ఇండియా టెస్టు క్రికెట్ క్యాప్‌ను అందుకొంటానని ఆశిస్తున్నాను" అని సూర్యకుమార్ తన మనసులోని మాట చెప్పాడు. బాగా ఆడిన సమయంలో కూడా టీమ్ ఇండియా నుంచి పిలుపు రాకపోవడంతో నిరాశకు గురైన సందర్భాలను తాను మర్చిపోనని సూర్యకుమార్ వెల్లడించాడు. " నా గతాన్ని ఎప్పటికీ గుర్తుంచుకునే ముందుకెళ్తాను. నేను ఒక్కడినే ఉన్నా.. నా భార్యతో ప్రయాణిస్తున్నా.. రెండు మూడేళ్ల క్రితం పరిస్థితి ఏంటి.. ప్రస్తుత పరిస్థతి ఏమిటని చర్చించుకుంటాం. అప్పటికీ ఇప్పటికీ ఏం మారిందో మాట్లాడుకుంటాం. అప్పట్లో కొంత నిరాశ ఉండేది. కానీ, దానిలో కూడా ఏదో ఒక ఆశాకిరణం వెతికే వాళ్లం. మరింత మెరుగైన క్రికెటర్‌గా ఎలా మారగలను అని ఆలోచించేవాణ్ని. ఆ తర్వాత కొంత భిన్నంగా ప్రయత్నించాను. సరైన ఆహారం, నాణ్యమైన సాధన, మంచి నిద్ర వంటివి వాటిల్లో ఉన్నాయి. ఆ ఫలాలను ఇప్పుడు అనుభవిస్తున్నాను. బాగా ఆడినా.. ఆడకపోయినా.. నేను మ్యాచ్ పూర్తయ్యాక.. హైలైట్స్ చూస్తాను. ఆ సమయంలో కొన్ని సార్లు నా షాట్లను చూసి నేనే ఆశ్చర్యపోతాను" అన్నారుమ్యాచ్‌ను మించి నేను ఆలోచించను. ఒక వేళ ఆటకు అవసరమైనదాని కంటే.. బౌలర్ల కంటే ఎక్కువగా ఆలోచిస్తే.. ప్లానింగ్ తప్పుదారి పడుతుంది. అందుకే వాస్తవిక పరిస్థితుల్లోనే ఉంటాను. అతిగా ఆలోచించను. బాగా ఆడిన సమయంలో అనుసరించిన రోజువారీ విధానాలను, సాధనను ఎప్పుడూ కొనసాగించాలని నేను అనుకుంటాను. 99శాతం అదే చేయడానికి ప్రయత్నిస్తాను. ఉదాహరణకు నేను జిమ్ చేస్తాను. సరైన సమయానికి భోజనం ముగిస్తాను. 15–20 నిమిషాలు కునుకు తీస్తాను. ఇవి చిన్న చిన్న విషయాలే. కానీ, మ్యాచ్ ఉన్న రోజుల్లో కూడా నేను ఇవే చేయడానికి యత్నిస్తాను. మైదానంలోకి వచ్చేటప్పటికి ఉత్సాహంగా ఉంటానన్నారు. ఇటీవల కాలంలో మేమిద్దరం కలిసి కొన్ని గేమ్స్ ఆడాం. మంచి భాగస్వామ్యాలు నెలకొల్పాం. నేను కోహ్లీతో కలిసి బ్యాటింగ్ చేయడాన్ని ఆస్వాదిస్తాను.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**